

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 312 | పేజీలు 15 | వేల 4/- | గురువారం 30 అక్టోబర్ 2025




# మొంథా తుఫాన్..
# రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ప్రభావం





మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు నాయుడు హెలికాప్టర్ ద్వారా ఏరియల్ విజిట్ చేసి బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నీటమునిగిన పంట పొలాలు, దెబ్బతిన్న రహదారులు, పునరావాస కేంద్రాల పరిస్థితులను పరిశీలించిన సీఎం తుఫాన్ బాధితులకు నిత్యావసరాలు, బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. విద్యుత్, రహదారుల పునరుద్ధరణ, డ్రైనేజీ, పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేసిన చంద్రబాబు, 18 లక్షల మందిపై తుఫాన్ ప్రభావం, 87 వేల హెక్టార్ల పంట నష్టం, 78,796 రైతులు ప్రభావితమయ్యారని అధికారుల నుంచి తెలుసుకున్నారు. సురక్షిత ప్రాంతాలకు 3,175 మంది గర్భిణీలను తరలించడం, 2,130 మెడికల్ క్యాంపులు నిర్వహించడం, 380 చెట్లు తొలగించడం వంటి అత్యవసర చర్యలతో ప్రజల భద్రతకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నాయి.

## తుఫాన్ తాకిడిలోనూ
## తుఫాన్‌లా నిలిచిన సీఎం చంద్రబాబు!

- ప్రజల కోసం గడిచిన రోజు... రాష్ట్రానికి భరోసా ఇచ్చిన నాయకుడు సీఎం చంద్రబాబు!
- ఉదయం 5 గంటల నుండే యాక్షన్ డే.. ప్రతి ప్రాణం ముఖ్యం
- ఏరియల్ సర్వే, నష్టస్థల పరిశీలన.. రైతుల పక్కన సీఎం
- పునరావాస కేంద్రాలలో బియ్యం, నిత్యావసరాలు పంపిణీ
- పొలాల్లో రైతులతో వ్యక్తిగత చర్చ.. పంట నష్టానికి హామీ
- సచివాలయంలో సమీక్షలు.. విద్యుత్, రహదారులు, తాగునీటి పట్ల ప్రత్యేక దృష్టి
- రాష్ట్రం కోసం 14 గంటల యాక్షన్ డే

## 48 గంటల అప్రమత్తం




- విద్యుత్, వసతుల పునరుద్ధరణ
- ముంపు, అంటువ్యాధి నివారణ
- వంతెనలు, చెరువులు, కాలువల పునరుద్ధరణ
- తుఫాన్ నివేదిక, పునరుద్ధరణ చర్యలు
- కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్ ఆదేశాలు

## మొంథా తుఫాన్‌పై
# సీఎం ఫుల్ యాక్షన్!



- 24 గంటల్లో రేషన్, 5 రోజుల్లో పంట నష్టం నివేదిక!
- విద్యుత్, రహదారుల పునరుద్ధరణకు డెడ్‌లైన్
- తాగునీరు కలుషితం అయితే కఠిన చర్యలు
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం
- 1.16 లక్షల మందికి పునరావాసం.. 1,200 శిబిరాలు ఏర్పాటు
- ప్రకాశం జిల్లా కలెక్టర్‌పై సీఎం అసహనం
- రైతులకు సహాయం, పంట రక్షణపై ఆదేశాలు
- తుఫాన్ అనంతర పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



# మొంథా తుఫాన్‌పై సీఎం ఫుల్ యాక్షన్!

## *24 గంటల్లో రేషన్, 5 రోజుల్లో పంట నష్టం నివేదిక!*

- **విద్యుత్, రహదారుల పునరుద్ధరణకు డెడ్‌లైన్**
- **తాగునీరు కలుషితం అయితే కఠిన చర్యలు**
- **మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం**
- **1.16 లక్షల మందికి పునరావాసం.. 1,200 శిబిరాలు ఏర్పాటు**
- **ప్రకాశం జిల్లా కలెక్టర్‌పై సీఎం అసహనం**
- **రైతులకు సహాయం, పంట రక్షణపై ఆదేశాలు**
- **తుఫాన్ అనంతర పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు**

**అమరావతి, అక్టోబర్ 29(ఎల్లో సింగం):** మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఐదు రోజుల్లోగా పంట నష్టానికి సంబంధించిన పూర్తి నివేదిక ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది పంట నష్టం వివరాలను త్వరగా సేకరించేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, వాటిని కాపాడేందుకు గల అవకాశాలపై రైతులకు తగు సూచనలు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. బుధవారం ఉదయం మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి, పర్యటన అనంతరం సాయంత్రం సచివాలయంలోని ఆర్టీజీ కేంద్రంలో... తుఫాన్ వల్ల సంభవించిన నష్టంపైనా, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు సేకరించన సమాచారం వరకు పరిశీలిస్తే... రాష్ట్రంలోని 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో 87 వేల హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, ఇందులో 59 వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వరి పంటతో పాటు, ప్రత్తి, మొక్కజొన్న, మినుము వంటి పంటలు నీట మునిగినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 78,796 మంది రైతులు నష్టపోయారని తెలిపారు. అలాగే 42 పశువులు చనిపోయినట్టు చెప్పారు. అయితే ఇది ప్రాథమికంగా ఉన్న అంచనాలు మాత్రమేనని.. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను చూస్తుంటే... తుఫాన్ ప్రభావం వల్ల జరిగిన నష్టం ఇంకా పెరిగేలా ఉందని అధికారులు వెల్లడించారు.

### యధావిధిగా ఆర్టీసీ సర్వీసులు

సహాయక చర్యలు ఏ విధంగా కొనసాగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ తక్షణం జరగాలని స్పష్టం చేశారు. బుధవారం రాత్రి కల్లా విద్యుత్ సరఫరా చేయాలని, గురువారం నాటికి రహదారుల గుంతలు మరమ్మతు పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసులు యధావిధి కొనసాగించాలని సూచించారు. ఈ విషయాల్లో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మరమ్మతులకు గురైన ఫీడర్లను పునరుద్ధరిస్తున్నామని, కూలిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వివరణ ఇచ్చారు. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను పటిష్ట పరచాలన్నారు. పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని చెప్పారు. జలాశయాల సమర్ధ నీటి నిర్వహణకు జిల్లా కలెక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పునరావాస కేంద్రాల్లోని కుటుంబాలకు గురువారం నాటికి బియ్యం, నిత్యావసరాల పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా తాగు నీటి సరఫరాకు ఇబ్బంది రాకూడదని, తాగునీరు కలుషితం అయితే సహించేది లేదని, డయేరియా కేసులు నమోదు కాకుండా రూరల్ వాటర్ సప్లయ్ అధికారులు బాధ్యత వహించాలన్నారు.





### ప్రకాశం జిల్లాలో మెరుగైన చర్యలు చేపట్టాలి


ఒంగోలు పట్టణంలో పలు కాలనీలు నీట మునగడంపై ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబుపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ఇటువంటి పరిస్థితి తలెత్తలేదని, భవిష్యత్‌లో పాలనా వైఫల్యం కనిపించకూడదని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ రక్షణ చర్యలపై పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతీ జిల్లాలోనూ తుఫాన్ల సమయంలో తలెత్తే పరిస్థితులను అధిగమించేలా ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోడ్లు, పునరావాస కేంద్రాలు, విద్యుత్-తాగునీటి సరఫరా వంటి విషయాల్లో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ప్రజాభిప్రాయం సేకరించి, లోపాలను సరిచేసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు ముగ్గురు మృతి చెందారని అధికారులు వెల్లడించగా, మృతుల కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తుఫాన్ తీరం దాటడంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తుఫాన్ తీవ్ర స్థాయిలో లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారని, ప్రభుత్వం తీసుకున్న రక్షణ చర్యలపై ప్రజల నుంచి సానుకూల స్పందన, సంతృప్తి వ్యక్తమవుతోందని వెల్లడించారు.



### మొత్తం 1.16 లక్షల మందికి పునరావాసం

రాష్ట్రంలో 1,209 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడంతో 1.16 లక్షల మందికి మొంథా తుఫాను సమయంలో ఆశ్రయం లభించింది. మొత్తం 249 మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాన్ ప్రభావం చూపింది. రాష్ట్రంలో 380 కి.మీ. పొడవున పంచాయతీరాజ్ రహదారులు, 14 బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతినగా రూ.4.86 కోట్ల నష్టం వాటిల్లింది. 2,294 కి.మీ. పొడవున ఆర్ అండ్ బీ రహదారులు దెబ్బతిని రూ.1,424 కోట్ల నష్టం సంభవించింది. రూరల్ వాటర్ సప్లయ్‌కు సంబంధించి రూ.36 కోట్లు, ఇరిగేషన్ పనుల్లో రూ.16.45 కోట్ల వరకు నష్టం జరిగింది. సురక్షిత ప్రాంతాలకు 3,175 మంది గర్భిణీలను తరలించారు. 2,130 మెడికల్ క్యాంపుల నిర్వహించారు. 297 రహదారులపై వరద నీరు పొంగి ప్రవహిస్తుండగా, వాటిని దారి మళ్లించేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 380 చెట్లు రహదారులపై విరిగిపడగా, అన్నింటినీ తొలిగించారు. మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.








# తుఫాన్ తాకిడిలోనూ..

# తుఫాన్‌లా నిలిచిన సీఎం చంద్రబాబు!



- ప్రజల కోసం గడిచిన రోజు... రాష్ట్రానికి భరోసా ఇచ్చిన నాయకుడు సీఎం చంద్రబాబు!
- ఉదయం 5 గంటల నుండే యాక్షన్ డే.. ప్రతి ప్రాణం ముఖ్యం
- ఏరియల్ సర్వే, నష్టస్థల పరిశీలన.. రైతుల పక్కన సీఎం
- పునరావాస కేంద్రాలలో బియ్యం, నిత్యావసరాలు పంపిణీ
- పొలాల్లో రైతులతో వ్యక్తిగత చర్చ.. పంట నష్టానికి హామీ
- సచివాలయంలో సమీక్షలు.. విద్యుత్, రహదారులు, తాగునీటి పట్ల ప్రత్యేక దృష్టి
- రాష్ట్రం కోసం 14 గంటల యాక్షన్ డే

**అమరావతి, అక్టోబర్ 29(ఎల్లో సింగం):** మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రం కొట్టుమిట్టాడుతున్న వేళ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని యాక్షన్ మోడ్‌లోకి దించారు. తుఫాన్ ప్రభావం మొదలైన నాటి నుంచే 24 గంటలు నిరంతరంగా పరిస్థితులను పర్యవేక్షిస్తూ ప్రజల రక్షణ, సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాత్రి అర్ధరాత్రి వరకు సమీక్షలతో తీరిక లేకుండా పనిచేసిన చంద్రబాబు, తెల్లవారుజామునే మళ్లీ ప్రజల భద్రత కోసం కదిలారు.

### ఉదయం 5 గంటలకే కార్యకలాపాలు ప్రారంభం

ముఖ్యమంత్రి రోజును ఉదయం 5 గంటలకే ప్రారంభించారు. వివిధ వర్గాల నుంచి, ప్రసార మాధ్యమాల ద్వారా వస్తున్న సమాచారాన్ని నిశితంగా గమనిస్తూ, రాష్ట్రంలోని అన్ని కలెక్టర్లు, అధికారులను అలెర్ట్ చేశారు. ఏ ప్రాంతంలోనూ ప్రజలకు ఇబ్బంది తలెత్తకూడదని, తుఫాన్ సహాయక చర్యల్లో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని స్పష్టం చేశారు. "ప్రజల ప్రాణాలకంటే ముఖ్యమేమీ లేదు" అని ఆయన స్పష్టంగా చెప్పారు.

### సచివాలయంలో సమీక్షల పర్వం

ఉదయం 9 గంటలకు సచివాలయంలోని ఆర్టీజీ సెంటర్‌లో పరిస్థితులపై మొదటి సమీక్ష జరిగింది. సీఎంవో, ఆర్టీజీ అధికారులతో కలిసి తుఫాన్ ప్రభావం, పునరావాస శిబిరాల పరిస్థితి, విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణపై విస్తృత చర్చ జరిగింది. ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా 25 వేలమంది అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం, జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించేందుకు అధికారులు చేసిన కృషిని అభినందించారు. "ప్రజల సేవే పరిపాలన యొక్క అసలైన అర్థం" అని అన్నారు.

### బాధితుల సహాయంపై దృష్టి.. ప్రతి కుటుంబానికి సాయం చేరాలి

ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి తుఫాన్ బాధితులకు ఆహారం, బియ్యం, నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందించే విధానాన్ని సమీక్షించారు. "24 గంటల్లోగా పునరావాస శిబిరాల్లోని ప్రతి కుటుంబానికి రేషన్ చేరాలి" అని ఆదేశించారు. అధికారులకు స్పష్టమైన సూచనలు ఇస్తూ, ప్రభుత్వం ప్రజల పక్కన ఉంటుందని ప్రజలకు హామీ ఇచ్చారు.

### ఏరియల్ సర్వేతో తుఫాన్ ప్రభావం సమీక్ష











మధ్యాహ్నం 12:30కు అమరావతిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో బయలుదేరి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలపై ఏరియల్ సర్వే ప్రారంభించారు. పల్నాడు, బాపట్ల, కృష్ణా, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాల్లో పంట నష్టం, వరద ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. చిలకలూరిపేట నుంచి నాగాయలంక, మచిలీపట్నం వరకు ప్రతి ప్రాంతంలో నీటిమునిగిన పొలాలు, దెబ్బతిన్న ఇళ్లను గమనించారు. ఆయనతో పాటు ఉన్న అధికారులు తక్షణ చర్యలకు సంబంధించి సూచనలు అందుకున్నారు.

### ప్రజల మధ్యలో సీఎం.. భద్రత లేకుండా పర్యటన

మధ్యాహ్నం 2 గంటల సమయంలో అల్లవరం మండలం ఓడరేవుల హెలిపాడ్ వద్ద ల్యాండ్ అయిన ముఖ్యమంత్రి, జడ్ కేటగిరీ భద్రత, బుల్లెట్‌ప్రూఫ్ వాహనం లేకుండా సాదాసీదా వాహనంలో ప్రజల మధ్యకు వెళ్లారు. పునరావాస కేంద్రాల్లో బాధితులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో ముచ్చటిస్తూ, వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. "ప్రభుత్వం మీ వెంటే ఉంది, ఎవరూ భయపడొద్దు" అంటూ ప్రజలకు ధైర్యం చెప్పిన సీఎం, మానవతా నాయకుడిగా మరోసారి నిలిచారు.

### రైతుల పొలాల్లోకి నేరుగా సీఎం భరోసా, హామీ

తర్వాత అరగట్ల పాలెం, బెండమూరులంక గ్రామాల్లో నీటమునిగిన పొలాలను స్వయంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టాన్ని అంచనా వేశారు. "రైతు బాధే నా బాధ" అంటూ రైతులకు భరోసా ఇచ్చారు. నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. అతని మాటల్లో ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, రైతు పట్ల ఉన్న ప్రేమ స్పష్టంగా కనిపించింది.

### తిరుగు ప్రయాణంలోనూ సమీక్షే

అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి తిరుగు ప్రయాణంలో కూడా హెలికాప్టర్‌లోంచి కాట్రేనికోన, అమలాపురం, అంబాజీ పేట, మండపేట, ఏలూరు జిల్లా ముదినేపల్లి ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావాన్ని పరిశీలించారు. ఎక్కడ నీరు నిలిచిపోయిందో, ఎక్కడ పంట దెబ్బతిందో నిశితంగా గమనించారు. ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా నిరంతర సమీక్షలో నిమగ్నమయ్యారు.

### సచివాలయంలో మళ్లీ సమీక్ష.. 14 గంటల నిరంతర యాక్షన్

సాయంత్రం 5:30కు హెలిపాడ్ వద్ద ల్యాండ్ అయిన వెంటనే సీఎం సచివాలయంలోకి వెళ్లి, ఆర్టీజీ సెంటర్ నుంచి మంత్రులు, అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఏరియల్ విజిట్‌లో గమనించిన అంశాలను వివరించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, రహదారుల పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలని స్పష్టం చేశారు. రాత్రి 7:30 వరకు సమీక్ష కొనసాగిస్తూ, ప్రజల పట్ల తన అంకితభావాన్ని మరోసారి ప్రదర్శించారు.

# 48 గంటల అప్రమత్తం

- ❑ విద్యుత్, వసతుల పునరుద్ధరణ
- ❑ ముంపు, అంటువ్యాధి నివారణ
- ❑ వంతెనలు, చెరువులు, కాలువల పునరుద్ధరణ
- ❑ తుఫాన్ నివేదిక, పునరుద్ధరణ చర్యలు
- ❑ కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్ ఆదేశాలు



**అమరావతి, అక్టోబర్ 29(ఎల్లో సింగం):**
రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో అత్యవసర చర్యలకు హై-లెవల్ పర్యవేక్షణ చేశారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

మంత్రిత్వ సమక్షంలో మంత్రి నారా లోకేష్ వృత్తాంతాలను సమీక్షిస్తూ, వచ్చే 48 గంటల పాటు అధికారుల అప్రమత్తత అత్యంత కీలకమని సూచించారు. రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు తీసుకోవాలని, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు 100% విద్యుత్ పునరుద్ధరణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు.

వర్షాల కారణంగా క్షతిగ్రస్తమైన పంటలను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవడం, పంటనష్టం అంచనాలను రూపొందించడం కూడా ముఖ్యమైన పాయింట్‌గా మంత్రి లోకేష్ సూచించారు. అలాగే, తుఫాను కారణంగా జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాల నివేదికలు సమర్పించమని ప్రత్యేకంగా ఆదేశించారు. వంతెనలు, కల్వర్టులు, చెరువులు, కుంటలు మరియు కాలువగట్ల పటిష్టతను పునరుద్ధరించడం, ప్రజలకు ఎటువంటి అవరోధాలు రాకుండా చేయడం ప్రాధాన్యతగా పేర్కొన్నారు.

ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం, పాముకాటుకు అవసరమైన యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచడం, పారిశుద్ధ్యం నిర్వహణ, ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడం వంటి అంశాలను కూడా మంత్రి లోకేష్ కట్టుబడి పర్యవేక్షించారు. మత్స్యకారులు మరియు ఇతర ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ తక్షణమే జరగాలని ప్రత్యేకంగా ఆదేశించారు.

ఈ టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పునరుద్ధరణ, సహాయక చర్యలపై తక్షణం స్పందనకు దోహదపడేలా సక్రమ పద్ధతిలో అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

# క్షణం తీరకలేకున్నా.. మంగళగిరిపై ప్రత్యేక దృష్టి

- ● ఎప్పటికప్పుడు అధికారయంత్రాంగానికి సూచనలు
- ● పునరావాస కేంద్రాల్లో ఇబ్బందుల్లేకుండా చర్యలు
- ● మొంథా తుఫాన్ ప్రభావం.. సత్వరమే పునరుద్ధరణ పనులు
- ● మంత్రి నారా లోకేష్ కార్యదక్షతకు నిదర్శనం



**మంగళగిరి, అక్టోబర్ 29(ఎల్లో సింగం):**
రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ గత మూడు రోజులుగా మొంథా తుఫాన్ తీవ్రతపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో సహచర మంత్రులతో కలిసి నిరంతర పర్యవేక్షణ చేశారు. క్షణం తీరిక లేకపోయినా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఓవైపు రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికార యంత్రాంగం చేపడుతున్న సహాయక చర్యలపై సమీక్షిస్తూనే, మరోవైపు మంగళగిరి నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలపై నగరపాలకసంస్థ, రెవెన్యూ, పోలీసు శాఖలకు తగు సూచనలు, సలహాలు అందించారు.

### గత పరిస్థితుల దృష్ట్యా....

మంగళగిరి నియోజకవర్గంలో గత పరిస్థితులను దృష్ట్యా మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల గుర్తింపు, పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనావేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఇంతకుముందే ఎంటీఎంసీ పరిధిలో 'స్వచ్ఛ మంగళగిరి' పేరిట డ్రైనేజీల్లో సిల్ట్ తొలగింపు చర్యలు పెద్దయెత్తున చేపట్టడం సత్ఫలితాలనిచ్చింది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటుచేయించారు. నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను తరలించేందుకు 24పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. కొండప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు మొదలు వారికెటువంటి ఇబ్బందులు కలగకుండా వసతులు, తాగునీరు, ఆహారం, వైద్యసహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఎంటీఎంసీ అధికారులు గత రెండు రోజులుగా నగరపాలకసంస్థ పరిధిలో ప్రధాన అవుట్ ఫాల్ మేజర్ డ్రైన్ లలో పూడికతీత పనులు చేపట్టారు. ఎన్నారై వద్ద, కాజ టోల్ ప్లాజా వద్ద గత అనుభవాల దృష్ట్యా పూడికలు తీయంచడం, యర్రబాలెం టబాకో కంపెనీ, రైస్ మిల్ రోడ్ లో కచ్చా డ్రైన్ ల ఏర్పాటు, సుందరయ్యనగర్ లో జంగిల్ క్లియరెన్స్, నవులూరు మారుతీనగర్, ఎంఎస్ఎస్ కాలనీ, మక్కెవారిపేట, ఎంవీఐ కార్యాలయం వద్ద నిల్వ ఉన్న నీటిని ఆయిల్ ఇంజిన్ తో మళ్లింపు, కచ్చా డ్రైన్ ల ఏర్పాటు, నిడమర్రు శివాలయం వద్ద కచ్చా డ్రైన్, ఇప్పటం రోడ్ వడ్డెరపాలెంలో పూడిక తీయించడంతోపాటు పలు చోట్ల కచ్చా డ్రైన్ లు ఏర్పాటు చేశారు. అలాగే, ఆత్మకూరు శ్రీశైల నగర్ లో నిల్వవున్న నీటిని ఆయిల్ ఇంజిన్ తో మళ్ళించారు. వడ్డేశ్వరం టవర్ రోడ్ తోపాటు పలు ప్రాంతాల్లో డ్రైనేజీల్లో పూడిక తీయించారు. కచ్చా డ్రైన్ లు ఏర్పాటుచేశారు. తాడేపల్లి ప్రభునగర్, తెల్ల క్వారీ ఏరియా, ట్యాంక్ రోడ్, చైతన్య తపోవన్ వద్ద, మహానాడు, గాంధీనగర్, ఎమ్మెల రామయ్య కాలనీ, శివదుర్గాపురం, బాపనయ్య పేట, డోలాస్ నగర్ వంటి పలు ప్రాంతాల్లో ఆయిల్ ఇంజన్ ల ఏర్పాటుచేశారు. నులకపేట చెరువు పొర్లకుండా కచ్చా డ్రైన్ చేపట్టారు. మంగళగిరి యాదవపాలెం, బ్యాంకు కాలనీ లలో నీరు నిల్వవుండకుండా ఆయిల్ ఇంజన్తో మళ్ళించారు. టిడ్కోలో మాన్ హెూల్స్ క్లీనింగ్, రత్నాలచెరువులో పెద్దయెత్తున పూడిక తీతలు, కచ్చా డ్రైన్ లు సిద్ధం చేశారు. చినకాకాని దీన్ దయాళ్ నగర్ లో పూడిక తొలగింపు పనులు వెంటనే చేపట్టారు. మంగళగిరి నియోజకవర్గంలో తుఫాన్ పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి, సమస్యాత్మక ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కలిగించి వారిని కేంద్రాలకు తరలించి అన్నివసతులు కల్పించారు.

### జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ లతోపాటు వ్యవసాయ, జలవనరుల శాఖల జిల్లా అధికారులు పర్యటనలు జరిపి పునరావాసకేంద్రాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు చేపట్టారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా రక్షిత మంచినీటి సరఫరా కేంద్రాల వద్ద జనరేటర్ లను సిద్ధంగా ఉంచారు. మంచి నీటి ట్యాంకర్లు, గల్ఫర్ లు, పలుచోట్ల జేసీబీలను అందుబాటులో వుంచారు. పునరావాస కేంద్రాల్లోనూ కరెంటు ఇబ్బందుల్లేకుండా గత రాత్రి జనరేటర్ లు ఏర్పాటు చేయించారు. క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు సహాయక చర్యలు చేపట్టేలా దిశానిర్దేశం చేశారు.

### సత్వరమే పునరుద్ధరణ చర్యలు

మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కూలిపోయిన చెట్లను సత్వరమే తొలగింపు చర్యలు చేపట్టడంతోపాటు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేశారు. మంగళగిరి ఇందిరానగర్, ఎల్బీ నగర్, కొత్త పేట భవానీ హాస్పిటల్ రోడ్, ఎన్నారై రోడ్, రత్నాలచెరువు, నాంచారమ్మ చెరువు వద్ద, అలాగే, తాడేపల్లి... సీతానగరం, ముగ్గురోడ్డు, కేఎల్ రావు కాలనీ, మహానాడు ప్రాంతాలు, మంగళగిరి రూరల్ నిడమర్రు-కంతేరు రోడ్ లలో నేలకొరిగిన చెట్లను యుద్ధప్రాతిపదికన తొలగింపు చర్యలు చేపట్టారు. ఎక్కడా కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. దుగ్గిరాల మండలంలోని ప్రతి గ్రామంలో ముంపు సమస్యలు లేకుండా చర్యలు చేపట్టారు. అలాగే, పంట పొలాలు వరద ముంపునకు గురికాకుండా సాధ్యమైనంతమేర నీటి మళ్ళింపు చర్యలు తీసుకున్నారు.

గతంలో విశాఖపట్నంలో హుద్ హుద్ తుఫాన్ వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గరుండి అధికార యంత్రాంగం సహాయక చర్యలను సమర్ధవంతంగా నిర్వహించేలా పర్యవేక్షణ జరిపారు. అదేవిధంగా నేడు మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వుండి నిరంతరం పర్యవేక్షణ చేయడంతోపాటు మంగళగిరి నియోజకవర్గంలో అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేసి తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచారు.

## కవితా శీర్షిక

# "పెద్దమ్మ"

పెద్దమ్మ, పెద్దమ్మ
పోదామా,పోదామా పల్లెకి

సాంప్రదాయ పండకి
నూతన పెళ్లికి
ఎద్దులని కట్టి ఎడ్ల బండ్లని
తోలుతూ అల్లరి చేదామా...!

నేలన గుంట తోవి
కాళ్ళతో గిరి గీసి
బుడ్డోడు చూపిన గోలీని గురిగా
కొట్టి అల్లరి చేదామా...!

కట్టేని కొట్టి
సదరంగా చెరిగి
బిళ్ళని చెక్కి
కొడితో పైకి లేపి అల్లరి చేదామా...!

చీరని చించి
జాలీగా పేడి
బొంగరానికి చుట్టి
గిర గిర తిప్పి అల్లరి చేదామా...!

కాలువ గట్లన
పారే నీటిన
చిందులేసి
ఈత లాడి అల్లరి చేదామా...!

పల్లె చిన్నపిల్లాడిలా
అల్లరి చేస్తుంది.
అలసిన దేహానికి
ఆహ్లాదాన్ని పంచుతుంది.

పెద్దమ్మ, పెద్దమ్మ
పోదామా, పోదామా పల్లెకి

గెడకి కొలికి
కత్తిని కట్టి కోసిన
తెల్లని, ఎర్రని
గుబ్బల తీపికి హారతీ పడదామా.!

ఈత చెట్టు దగ్గర
ఎరుకుని తిన్న
తియ్య, తియ్యని
ఈత పళ్ళ తీపికి హారతీ పడదామా...!

వెళ్తున్న ట్రాక్టర్ ని
బురిడీ లాడించి
చేతులతో లాగి పళ్ళుతో చీల్చిన
చెరుకు గెళ్ళల
తీపికి హారతీ పడదామా...!

కాడలని పేరికి
కట్టగా కట్టి
లేత ఆకుని వలిచి, రుద్దిన
గోంగూరరుచికిహారతీపడదామా..!

అత్తని ఒప్పించి
కోడలని మెప్పించి
పిండి వంటల
రుచులకి హారతీ పడదామా...!

పల్లె తేన్నెలా
తీపిని పంచుతుంది
పల్లె అమ్మలా
అనుబంధాన్ని పెంచుతుంది.

(ఇంకా ఉంది తరువాయి భాగం
రేపటి దిన పత్రికలో )

**టి. ముత్యాల సాయి**
**కవి, రచయిత**
**బిరుదు: సాహితీ రత్న**
**(త్వరలో ముత్యాల సిరులు**
**కావ్యం ఆవిష్కరణ)**
**తిరుపతి జిల్లా**

# ముఖ్యమంత్రి చంద్రబాబుకి కోనసీమ తుఫాన్ పరిస్థితులపై

## మంత్రి అచ్చెన్నాయుడు వివరాలు



కోనసీమ, ఎల్లో సింగం

రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు, మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతమైన డా.బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పరిస్థితులపై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి సమగ్రంగా వివరించారు. మంత్రి అచ్చెన్నాయుడు గారు జిల్లా వ్యాప్తంగా పర్యటించి, తుఫాన్ ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. గాలులు, వర్షాల కారణంగా కొన్నిచోట్ల విద్యుత్ సరఫరా అంతరాయం, చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన విషయాలను ముఖ్యమంత్రి గారికి నివేదించారు. రైతుల పంటల నష్టం, రహదారి రవాణా అంతరాయం, పల్లె ప్రాంతాల్లో గృహాల దెబ్బతిని పరిస్థితులను వివరించారు. తుఫాన్ సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవడంపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్, రవాణా, త్రాగునీటి పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, అవసరమైన అన్ని వనరులు సమకూర్చినట్లు వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలపై ఎప్పటికప్పుడు సమీక్ష కొనసాగించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం చూపాలని ఆదేశించారు. రైతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం సమగ్రంగా పని చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# రాష్ట్రానికి సీఎం చంద్రబాబు నాయకత్వం దేవుడు ఇచ్చిన వరం

## సీఎం చంద్రబాబు ముందుచూపుతోనే మొంథా తుఫాన్ బారిన పడకుండా పెద్ద నష్టాన్ని ఆపగలిగాం





కోనసీమ, ఎల్లో సింగం

రాష్ట్రానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం దేవుడు ఇచ్చిన వరమని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. అంతర్వేది పుణ్యక్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దర్శించుకున్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపు వల్లే మొంథా తుఫాన్ బారిన పడకుండా పెద్ద నష్టాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు. ముందుగానే అన్ని విభాగాలను అప్రమత్తం చేయడం, సమన్వయ చర్యలు చేపట్టడం వల్లే ప్రజల ప్రాణాలు కాపాడబడ్డాయని తెలిపారు. ప్రజల ప్రాణాలు కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ఈ తుఫాన్‌లో దేవుడి దయతో, సీఎం చంద్రబాబు జాగ్రత్తలతో రాష్ట్రం పెద్ద విపత్తు నుండి బయటపడింది అని మంత్రి తెలిపారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రజల భద్రత కోసం పగలు రాత్రి తేడా లేకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు సురక్షితంగా ఉండడం దైవానుగ్రహం అని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, పంటలకు నష్టం కలగకుండా తక్షణ సాయంతో ముందుకు వస్తామని మంత్రి వెల్లడించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, రవాణా, పంట నష్టాల పునరుద్ధరణపై అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. ప్రభుత్వం రైతు కోసం, ప్రజల కోసం ఉందనే నమ్మకం ప్రజల హృదయాల్లో నిలవాలి. దేవుడి దయ, ప్రభుత్వ దృఢ సంకల్పం కలిస్తే ఏ విపత్తునైనా తట్టుకోగలం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి కి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శానిటేషన్‌పై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది

**-మార్చి 31నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా చూస్తాం**

**-విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ**

**-టిడ్కో, శానిటేషన్, ట్రాఫిక్ సమస్యలపై చర్చ**







అనంతపురం ఎల్లో సింగం

నగరంలో శానిటేషన్ వ్యవస్థ గతం కంటే మెరుగుపడిందని.. దీనిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన కలెక్టరేట్ లో జరిగిన జిల్లా విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో టిడ్కో ఇళ్ల ఇంకా పూర్తి కాకపోవడం, నగరంలో పారిశుద్ధ్యం, ట్రాఫిక్ సమస్యల గురించి చర్చ జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో టిడ్కో ఇళ్ల నిర్మాణం సాగలేదన్నారు. గతంలో 2112ఇళ్ల నిర్మాణం చేపట్టగా 80శాతం వరకు పూర్తయ్యాయన్నారు. రెండు వారాల్లో ఈ పనులు పునఃప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. సబ్ స్టేషన్ కూడా దాదాపు పూర్తైందన్నారు. మార్చి 31నాటికి 2300ఇళ్లు పూర్తయ్యేలా చూస్తామన్నారు. పారిశుద్ధ్యం గురించి కౌన్సిల్ సమావేశంలో కూడా చర్చించామని, మంగళవారం ఉదయం తాను కూడా స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేసినట్టు వివరించారు. ప్రస్తుతం డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్లు ఉండటం, ప్రభుత్వం మారిందన్న ఉద్దేశ్యంతో వీటిపై పర్యవేక్షణ లేదన్నారు. దీనిపై అధికారులతో సమావేశం నిర్వహించి.. నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పామన్నారు. దీనిపై ఇక నుంచి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్టీఆర్ మార్గ్ తో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఉందని.. దీని గురించి ఎస్పీతో మాట్లాడి.. తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలను పర్యవేక్షించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

## - పల్లెపాలెం గ్రామంలో పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులకు దుప్పట్లు, మందులు పంపిణీ





కోనసీమ, ఎల్లో సింగం (

మోంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పునరావాస చర్యలను పరిశీలించడానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన మరియు మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఈ రోజు కోనసీమ జిల్లాలోని అంతర్వేది మండలంలోని పల్లెపాలెం గ్రామాన్ని సందర్శించారు. తుఫాన్ సమయంలో గాలివానలు, అధిక వర్షాల ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉందని మంత్రి తెలిపారు. పల్లెపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడ ఉన్న బాధితులతో మాట్లాడి వారి అవసరాలు, పునరావాస కేంద్రాన్ని మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడ ఉన్న బాధితులతో మాట్లాడి వారి అవసరాలు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులకు దుప్పట్లు, మందులు, అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు త్వరితగతిన పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. తరువాత మంత్రి అచ్చెన్నాయుడు గారు గోదావరి నది సముద్ర సంగమ స్థలమైన అంతర్వేది వద్ద తుఫాన్ ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. గోదావరి ప్రవాహం మరియు సముద్ర అలల పరిస్థితిని తెలుసుకుంటూ, స్థానిక మత్స్యకార కుటుంబాలతో మాట్లాడి వారి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత. ఎటువంటి పరిస్థితుల్లోనూ బాధితులు నిరాశ చెందకుండా చూడడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్‌కు అక్షర విద్యార్థి ఎంపిక

## -అండర్-17 పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారుడికి అభినందనలు

చిట్వేల్, అక్టోబర్ 29ఎల్లో సింగం ప్రతినిధి

క్రీడలలో మండల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. చిట్వేల్ మండల కేంద్రంలోని కడప మాంటిస్సోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఆదివారం నాడు నిర్వహించిన అండర్-17 బాల బాలికల వాలీబాల్ పోటీలలో చిట్వేల్ మండలం, అక్షర హైస్కూల్‌కు చెందిన ఒక విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన ఈ విద్యార్థి, తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరులో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నారు.

**-పాఠశాల యాజమాన్యం అభినందనలు**

తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల అక్షర హైస్కూల్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. ఈ



సందర్భంగా:పాఠశాల కరస్పాండెంట్ ఆర్. మల్లికార్జున్ నాయుడులిలి మరియుపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి స్రవంతి మేడం మాట్లాడుతూ, "ఈ విజయం తమకు ఎంతో ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఈ విద్యార్థి జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించి, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని" ఆకాంక్షించారు.

**-సత్కారం:**

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని, పాఠశాల తరఫున కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థి తల్లిదండ్రుల చేతుల మీదుగా చిరు కానుకతో సత్కరించారు.ఈ విజయానికి కీలక పాత్ర పోషించిన అక్షర స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు సుకుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్రమాదపు అంచున పెదరామ వంతెన



సీతంపేట అక్టోబర్ 29(ఎల్లోసింగం)

సీతంపేట మండలం పెదరామ గ్రామ సమీపంలో గల వంతెన శిథిలావస్థకు చేరి కురుస్తున్న వర్షాలకు కూలిపోయేస్థితికి చేరుకుంది. దీంతో ఆ చుట్టుపక్కల గ్రామస్థులు, రహదారిగుండా నిత్యం రాకపోకలు జరిపే ఆయా గ్రామాల ప్రజలు,వాహనదారులు ఎప్పుడు కూలిపోతుందోనని తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. పూర్తిగా శిథిలావస్థకుచేరుకోవడంతో గ్రామస్థులు ఎరుపు రంగు హెచ్చరిక బోర్డుఏర్పాటు చేశారు.వంతెన ఏ క్షణంలో కూలిపోతుందని భయంగుప్పిటలో ప్రయాణాలు చేస్తున్నారు. తక్షణం మరమ్మతులు చేపట్టాలనిప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# మొంథా' తుఫాను నేపథ్యంలో ఎల్లమరాజు చెరువును పర్యవేక్షించిన ఎమ్మెల్యే శ్రీధర్

## -ప్రమాద నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం





చిట్వేల్, అక్టోబర్ 29ఎల్లో సింగం ప్రతినిధి

'మొంథా' తుఫాను ప్రభావం నేపథ్యంలో, చిట్వేల్ మండలంలోని ప్రధాన జలాశయమైన ఎల్లమరాజు చెరువు పరిసర ప్రాంతాలను ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి కలిసి పరిశీలించారు.రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా) చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడైన ముక్కా సాయి వికాస్ రెడ్డి ఈ పర్యటనలో పాల్గొన్నారు.

**-పరిశీలన - సమీక్ష:**

చెరువు వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి , తుఫాను కారణంగా చెరువులోకి వచ్చిన వరద నీటి స్థాయిని, చెరువు బండల (కట్టల) పరిస్థితిని, కాలువ మరమ్మత్తుల ఆవశ్యకత వంటి అంశాలను స్థానిక నాయకులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వరద ఉద్ధృతి ఇంకా పెరుగుతుందని అంచనా వేస్తున్నందున చెరువు బండలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే శ్రీధర్ ఆదేశించారు. అలాగే, పరిసర గ్రామ ప్రజల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**-పర్యటనలో పాల్గొన్న నాయకులు:**

ఈ తుఫాను ప్రభావిత ప్రాంతాల పరిశీలన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. వారిలో మాదాసు నరసింహ, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, బొంతల నాగేశ్వరరావు, దొండ్ల వాగు మధు, తుపాకుల పెంచలయ్య, మద్దూరి మన్మధ, షేక్ రియాజ్, కావేరి అవినాష్, పెద్దం సాయి, సువారపు నాగేష్, యానాది రాజు, కొత్తూరు ఈశ్వరయ్య, బోయపల్లి నరసింహులు, సుధాకర్, పవన్ రాజు, రాళ్ల సునీల్, రామకృష్ణ, కొత్తపల్లి ఈశ్వరయ్య, నాగరాజు, శివకుమార్ రాజు, గణేష్ తదితరులు ఉన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు





సీతంపేట అక్టోబర్ 29(ఎల్లోసింగం)

సీతంపేట మండలం కొండాడ పంచాయతీ పరిధిలోని లాడ గ్రామంలోమంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ఆరిక రమేష్ సవర లక్కాయి కి చెందిన రెండురేకిలు ముందుభాగాలు కూలిపోయాయి. ఈసమాచారం అందడంతో సీతంపేట మండల అధికారులు ఎపిఒవెంకట గణేష్,తహశీల్దార్ డి. శ్రీకన్య, ఎంపిడిఒ బిబిమిశ్రా, ఆర్ఎస్ఐ విజయ గణేష్ బాబు, హౌసింగ్ ఎఇవెంకటేష్ బుధవారం లాడ గ్రామాని సందర్శించి ఆ రెండు రేకిల్లుని పరిశీలించి, నష్టాన్ని అంచనావేశారు.

# గత పాలకుల నిర్లక్ష్యం...అశ్రద్ధ నేడు పట్టణాన్ని ముంచేసింది

## మాజీమంత్రి ప్రత్తిపాటి

**-పట్టణంలో పలుకాలనీలు నీటమునిగి ప్రజలు నిరాశ్రయులు కావడానికి కారణం గత ప్రభుత్వ వైఫల్యాలే. జిల్లా... నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా 18 సెం.మీ వర్షపాతం నమోదైంది.**

**-రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రం ఉదారంగా ఆదుకుంటేనే మరలా సాగు జరిగి.. వ్యవసాయం మనుగడ సాధిస్తుంది.**

**-పట్టణంలోని పలువార్డులు.. పసుమర్రు ఎస్టీ కాలనీలో పర్యటించి తుపాను సహాయ పునరావాస కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ తో కలిసి పర్యవేక్షించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**





పల్నాడు జిల్లా ఎల్లో సింగం ప్రతినిధి:

–గత పాలకులు పట్టణ మరియు పరిసర గ్రామాల్లోని డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయకుండా, అవసరమైన చోట కొత్తగా కాలువల నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుతో నేడు మొంథా తుపాను తీవ్రతకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. బుధవారం ఆయన తుపాను తీవ్రత తగ్గాక పట్టణం మరియు పలు గ్రామాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తో కలిసి పర్యటించి, సహాయక చర్యలు పర్యవేక్షించారు. పసుమర్రు ఎస్టీ కాలనీ నీటమునగడంతో స్థానికుల్ని సమీపంలోని ప్రభుత్వ పాఠశాలకు తరలించి, భోజన..వసతి ఏర్పాట్లు చేయించారు. అనంతరం పట్టణంలోని డైక్ మెన్ కాలనీ (11వ వార్డు), 17వ, 28 వ వార్డు (శాంతినగర్), 29, 30, 38 వార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లోని వారికి స్వచ్ఛమైన తాగునీరు, ఆహారం, దుప్పట్లు అందించాలని, ప్రభుత్వం అందించే ప్రతి సాయం వారికి అందేలా చూడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, ఇతర నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలని స్పష్టంచేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 18 సెం.మీ. వర్షపాతం నమోదైంది...గాలులకు విద్యుత్ తీగలు తెగి, సరఫరా నిలిచిపోయింది.జిల్లావ్యాప్తంగా.. మరియు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 18 సెం.మీ. వర్షపాతం నమోదైందని, గాలులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారని ప్రత్తిపాటి తెలిపారు. తుపాను తీరాన్ని తాకే సమయంలో గాలి తక్కువగా ఉండి వర్షం ఎక్కువగా కురిసిందని ప్రత్తిపాటి చెప్పారు. దానివల్ల పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయన్నారు. సంజీవనగర్, శాంతినగర్, వీరముష్టి కాలనీ, జాగుపాలెం, కొండ్రుపాడు, పోలిరెడ్డి పాలెం ప్రాంతాలను వర్షపు నీరు ముంచెత్తిందన్నారు. భవిష్యత్ లో ఇటువంటి పరిస్థితి తలెత్తినప్పుడు మరలా వరదనీరు జనావాసాల్లోకి రాకుండా డ్రైనేజ్ లను బలోపేతం చేయాలన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపునీరు చేరిందని, దెబ్బతిన్న ఇళ్ల మరమ్మతులకు ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామన్నారు. గత పాలకులు పట్టణాభివృద్ధిని నిర్లక్ష్యం చేసినందునే నేడు ముంపుప్రాంతాలు నీటమునిగాయిఈ విధమైన పరిస్థితి భవిష్యత్ లో తలెత్తకుండా ఉండాలంటే పట్టణ డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించా లన్నారు. గత పాలకులు పట్టణాభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రోడ్లు.. డ్రైనేజ్ ల వంటి కనీస వసతుల్ని కూడా అశ్రద్ధ చేశారని, దాని ఫలితమే ఇప్పుడు ప్రజలకు అనుభవిస్తున్న కష్టాలని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎంత వర్షం వచ్చినా మున్ముందు ఎక్కడా నీరు నిలవకుండా, పట్టణంలో కురిసిన వర్షపునీరు మొత్తం కుప్పగంజి, ఓగేరు వాగుల్లోకి చేరేలా ఇంజనీర్లను సంప్రదించి డ్రైనేజ్ వ్యవస్థను సమగ్రంగా పునరుద్ధరిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. సమస్య తీవ్రతను ముఖ్యమంత్రికి తెలియచేసి, ప్రజల కష్టాలు వచ్చే వర్షాకాలం లోపు పరిష్కారమయ్యేలా చూస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. పత్తి పూర్తిగా దెబ్బతిన్నది.. వరి, మిర్చి సగానికి పైగా దెబ్బతిన్నాయి.. రైతులకు కోలుకోలేని నష్టం..రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేంద్రం తక్షణమే రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, భవిష్యత్ లో రైతులు మరలా సాగు చేపట్టాలంటే ఈ తుపానుకు దెబ్బతిన్న వారికి సంపూర్ణ న్యాయం చేయాలని ప్రత్తిపాటి కోరారు. అరకొర సబ్సిడీలు.. రాయితీలు కాకుండా పూర్తిస్థాయిలో రైతులకు సాయం అందించి కేంద్రమే ఆదుకోవాలని మాజీమంత్రి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, ఇనగంటి జగదీష్, జాలాది సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్, డిఇ అబ్దుల్ రహీమ్, జనసేన పట్టణ అధ్యక్షులు మున్నీర్ హాసన్, బీజేపీ నాయకులు నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# హేమావతి పంచాయితీలో వైసీపీ, కాంగ్రెస్, ఖాళీ టిడిపిలో చేరిక

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక.**

**అమరాపురం మండలం హేమావతి గ్రామంలో వైసిపి కాంగ్రెస్ నుంచి భారీగా వలసల పర్వం.**

హేమావతి పంచాయితీ కేంద్రంలో వైసిపి, కాంగ్రెస్, పార్టీకి చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలో మాజీ టెంపుల్ చైర్మన్ నాగరాజు, రవీంద్ర వీరితోపాటు 100కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు, వారికి పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,యువ నాయకులు నారా లోకేష్, ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పరిశ్రమలు రాష్ట్రానికి పరుగులు పెడుతున్నాయని దానివల్ల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అదేవిధంగా రైతులకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు ఇస్తున్నారని, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని త్వరలో అమరాపురం మండలానికి హంద్రీనీవా జలాలు వస్తున్నాయని గ్రహించి తామ కూడా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని గ్రహించి ఇన్ని సంవత్సరాలు వైసిపి కాంగ్రెస్ పార్టీలో ఉన్న తమకు న్యాయం జరగలేదని, మమ్ములను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు, అందుకోసం తెలుగుదేశం పార్టీలో చేరి మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా కృషి చేస్తామన్నారు. టిడిపిలో చేరిన వారికి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కలిసిమెలిసి పనిచేసే పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి గారు . సూచించారు ,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి,





మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, క్లస్టర్ ఇన్చార్జిలు కృష్ణమూర్తి, ఎంపిటిసి ఓంకార్ స్వామి, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కార్యదర్శి నాగరాజు, నవీన్, డైరెక్టర్ దాదు, టెంపుల్ చైర్మన్ కరేగౌడ్ , ప్రకాష్ శివకుమార్ శ్రీనివాస్ మంజునాథ్, తిప్పజ్జ, కుమార్ స్వామి, తిమ్మే గౌడ, రామచంద్రప్ప, రామచంద్ర, నాయకులు పాల్గొన్నారు,

## గుడిపల్లి మండలంలో వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిక 30 కుటుంబాలు

కుప్పం అక్టోబర్ 29(ఎల్లో సింగం

కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలో కంచ బంధార్లపల్లి పంచాయతీ వైయస్సార్ పార్టీ నీ వీడి తెలుగుదేశం పార్టీలోకి సుమారు 30 కుటుంబాలు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం గుడిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుల



సమక్షంలోతెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది...

## తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి : మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

జిల్లాలో మూడు గిరిజనఅసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, ఆయా సిగ్మెంట్లలో ఏజన్సీ ప్రాంతం ఎక్కువని, తుఫాన్ ప్రభావంతో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. రెవెన్యూ, మండల పరిషత్ అధికారులతో కలిసి మామిడిపల్లి, శంబర రోడ్డు, వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు, సువర్ణముఖి నదీ పరిసరాలను పరిశీలించారు. మామిడిపల్లి గ్రామ పెద్దలతో కలిసి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, వసతి గృహాలను సువర్ణ ముఖి నది ప్రవాహాన్ని, ఆసుపత్రిలో ప్రవేశించిన నది నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్సిసి వైద్యాధికారి శివకుమార్ తో మాట్లాడగా ఆసుపత్రి పరికరాలను వేరే ప్రదేశంలో పెట్టిన విషయాన్ని మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదురైనా, నష్టం వాటిల్లినా వెంటనే 1912 నెంబర్ లేదా 100, 101 లకు కూడా ఫోన్ చేసి చెప్పాలన్నారు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే పాఠశాలలకు మూడు రోజులు, అంగన్వాడీ కేంద్రాలకు ఐదు రోజులు సెలవు ఇచ్చామన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ జేసీలతో మాట్లాడుతున్నామన్నారు. పర్యటనలో ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, మాజీ సర్పంచ్ బూస తౌడు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సహాయక చర్యలతో ప్రాణ నష్టం నివారించగలిగాం

- సిఎం చంద్రబాబు నాయిడు నిరంతర పర్వేక్షణతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.
- పరస్పర సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు, నాయకులకు అభినందనలు
- పార్లపల్లి గ్రామంలో కూలిపోయే పరిస్థితిలో వున్న ఇళ్లను పునర్ నిర్మిస్తాం.
- పునరావాస ప్రాంతాలలో తలదాచుకుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం ఆదుకుంటుంది.
- తుఫాను ప్రభావిత గ్రామాలలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.





విడవలూరు (ఎల్లోసింగం)
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలలతో అధికారులు మరియు నాయకులు ముంపు గ్రామ వాసులను సురక్షిత ప్రాతాలకు తరలించడం వల్ల ప్రాణ నష్టం నివారించగలిగామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో ఎస్టీ కాలనీలో మొంథా తుఫాను ధాటికి కూలిపోయిన ఇళ్లను ఆమె పరిశీలించారు. 44 కుటుంబాలకు చెందిన 100 మందికి పైగా గిరిజనులు ఆశ్రయం పొందుతున్న పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ముంపుకు గురయ్యే అవకాశం వున్న గిరిజన కాలనీ వాసులను అధికారులు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా తరలించడంతో ప్రాణ నష్టం తప్పిందన్నారు. పరస్పర సమన్వయంతో పని చేసి నష్ట నివారణ చర్యలు చేపట్టిన అధికారులు మరియు నాయకులను ఆమె అభినందించారు. కూలిపోయే దశలో వున్న పార్లపల్లి గిరిజన కాలనీ ఇళ్ల దుస్థితి గురించి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా గిరిజనుల ఇళ్ల పునర్నిర్మాణానికి ప్రభుత్వం సమ్మతించిందని తెలిపారు. గిరిజన కాలనీ పునర్నిర్మించే వరకు వారికి తాత్కాలిక నివాసాలు ఏర్పాటు ఏర్పాటు చేస్తామన్నారు. పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం 3 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ వంట నూనె కిలో ఉర్లగడ్డలు మరియు కిలో ఎర్రగడ్డలు అందచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు రెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ నగేష్ కుమారి పార్లపల్లి సర్పంచ్ రామిశెట్టి స్వాతి, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక టిడిపి నాయకులు తాత బాలకృష్ణ, అడపాల జనార్ధనరెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు మరియు పందుల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వట్టిగెడ్డ రిజర్వాయర్‌ను పరిశీలించిన ప్రభుత్వ విప్..





కురుపాం(ఎల్లోసింగం)
మొంథా తుఫాన్ నేపథ్యంలో కురుపాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండలంలో ఉన్న వట్టిగెడ్డ రిజర్వాయర్ ను బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి గారు పరిశీలించారు. మొంథా తుఫాన్ వలన భారీ వర్షాలు కురవడం వలన రిజర్వాయర్ నీటిమట్టం పెరగడంతో నీటిని జలాశయం నుండి బయటకు విడుదల చేశారు. నీటిని విడుదల చేయడం వలన కురుపాం నుండి తూర్పు ముఠా కి వెళ్లే ప్రధాన రహదారి కల్వర్టు పై నుండి నీరు వెళ్లడం వలన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గారు ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. తూర్పు ముఠా ప్రజలు నీటి ప్రవాహం తగ్గేవరకు ఈ మార్గంలో ప్రయాణించవద్దని సూచించారు. ఎమ్మెల్యే గారి వెంట జియ్యమ్మవలస కన్వీనర్ జోగి భుజంగరావు, పిఏసిఎస్ చైర్మన్ సోముల మాస్టర్, దాసరి రామారావు, జి ఎల్ పురం కన్వీనర్ అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండంగి ప్రసాద్ రావు, రామారావు, బాలు, జలాశయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వామియే శరణమయ్యప్ప
## అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప




చల్లపల్లి విజయవాడ రోడ్డు నిమ్మల తోటలో వేంచేసి ఉన్న
శ్రీ హరిహర పత్ర అయ్యప్ప స్వామి క్షేత్రం నందు
2025 అక్టోబర్ నెల 30వ తేదీ నుండి జనవరి 17 2026 వరకు
దీక్షాపరులైన అయ్యప్పలు, భవానీలు, శివ స్వాములు, మరియు మాలాదారులందరికీ సద్ది ఏర్పాటు చేయుటకు స్వామి వారి అనుగ్రహం లభించింది..
కావున ఈ సదుపాయాన్ని స్వాములు వినియోగించుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థిస్తున్నాము...
ఇంతటి బృహత్కరమైన కార్యక్రమములో చద్ది పెట్టదలుచుకున్న దాతలు మీరు చద్ది పెట్టదలుచుకున్న తేదీలను కమిటీ వారికి సంప్రదించి నమోదు చేయించుకోగలరు...
అంతేకాకుండా ఈ కార్యక్రమానికి సంబంధించిన కూరగాయలు పప్పు దినుసులు మరియు నగదు ఇవ్వదలుచుకున్న దాతలు కూడా కమిటీ వారిని సంప్రదించి రసీదు పొందగలరు.
మాలాధారణ చేసిన స్వాములకు , భవానీలకు, శివ స్వాములకు వసతి సౌకర్యం కూడా కలదు.
ఇట్లు,
ఆలయ కమిటీ ,
అన్నవరపు పాండురంగారావు గురు స్వామి గారు,
శ్రీ దింటకుర్తి వెంకట మోహన్ రావు గారు,
(ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్తలు),
మార్గాని చంద్రశేఖర రావు గురుస్వామి గారు,
శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి క్షేత్రం
చల్లపల్లి
ఫోన్ నెంబర్ - 9133309005, 9440661764.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు(ఎల్లోసింగం)
పెనమలూరు నియోజకవర్గ వ్యాప్తంగా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ గారు,కంకిపాడు మండలం అధికారులతో కలిసి మంతెన,తెన్నేరు,జగన్నాథపురం,ఉయ్యూరు మండలం అధికారులతో కలసి కలవపాముల,కాటూరు,కడవకోళ్ళు, ఆకునూరు గ్రామాల్లో వరిపంటలను పరిశీలించారు. తుఫాన్ ప్రభావం వలన తీవ్రంగా వీచిన గాలులకు వరిచేలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు, కూటమి నేతలు, ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ గారి తెలియపరచగా,క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న ప్రాంతాల్లో పంటచెలను పరిశీలన చేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు,

**మండల పరిధిలో ఉన్న వ్యవసాయ అయకుట్టు,**

ఏవిధమైన పంటలు ఉన్నాయి, ఎంతవరకు నష్టపోయాయి అనే విషయాలను క్షుణ్ణమైన పరిశీలన చేసి తుది రిపోర్ట్ 24 గంటల్లో అందించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు మీడియాతో మాట్లాడుతూ, మొంథా తుఫాను కారణంగా ప్రజలకు అండగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగమంతా ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించేలా ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చేయగలిగామని అన్నారు.పశువులు మూగజీవాలను కూడా సంబంధిత శాఖ వైద్యుల, సిబ్బంది సహకారంతో కాపాడగలిగామని, విద్యుత్ శాఖ, రోడ్డు భవంతుల శాఖ అధికారుల సమన్వయంతో ఇళ్ల మధ్యలో, రహదారుల మధ్యలో తుఫాన్ ప్రభావం వలన విరిగిన చెట్లు, కరెంటు స్తంభాలను షుమారుగా 50 కి పైగా పునరుద్ధరించి ప్రజలకు సౌకర్యం ఉండేలా చేశామని అన్నారు.వ్యవసాయమే జీవనాధారంగా ఎకరాకు 35 వేల వరకూ పెట్టుబడి పెట్టినా రైతు రాబోయే 30 రోజుల్లోపు దిగుబడి వస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో తుఫాన్ ప్రభావం వలన తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వచ్చిందని, అధికారుల సమన్వయంతో పూర్తి వివరాలు సేకరించి నష్టం జరిగిన అంచనాలు రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం వచ్చేలా కృషి చేస్తానని, రైతులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## సహాయక చర్యల్లో ముందుండాలి మండల పార్టీ అధ్యక్షులు



సీతంపేట అక్టోబర్29(ఎల్లోసింగం)
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మొంథా తుపాను సహాయక చర్యల్లో జన సైనికులు ముందుండాలని జనసేన పార్టీ మండలఅధ్యక్షులు మండంగి విశ్వనాథం కోరారు. బుధవారం ఆయన విలేకరులతోమాట్లాడారు. ప్రభుత్వ యంత్రాంగానికి పార్టీ శ్రేణులు సహకరించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతోప్రజలకు అండగా ఉండాలని కోరారు.తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి : మంత్రి గుమ్మడి సంధ్యారాణి

# మొంథా తుఫాన్ తీవ్రత తగ్గినా విద్యుత్,రవాణా ఇబ్బందులు

## మంత్రి అచ్చెన్నాయుడు

అమలాపురం, ఎల్లో సింగం ప్రతినిధి

మొంథా తుఫాన్ ముందుగా ఊహించినంత తీవ్రత కనబరచకపోయినా, విద్యుత్ సరఫరా మరియు రహదారి రవాణా వ్యవస్థలకు ఇబ్బందులు కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరి, రీడెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి తుఫాన్ సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుఫాన్ ఈదురుగాలుల ప్రభావంతో జిల్లావ్యాప్తంగా సుమారు 300 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వాటి పునరుద్ధరణ పనుల్లో 80 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 20 శాతం పనులు రాబోయే రెండు గంటల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎంఈడీ పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు రేయింబవళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 54 సబ్‌స్టేషన్లు తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయాలి అని సూచించారని, ఆ దిశగా వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రామచంద్రపురం, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం వంటి ప్రాంతాల నుండి మానవ వనరులను తరలించి విద్యుత్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై కూలిన వృక్షాలను తొలగించి రాకపోకలను పూర్తిగా పునరుద్ధరించామని, నేటి నుండి ఆర్టీసీ బస్సులు నూటికి నూరు శాతం రాకపోకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం పునరావాస కేంద్రాలలో భోజన వసతి పొందిన వారందరికీ బుధవారం సాయంత్రం వరకు ఆశ్రయం కల్పించి, రాత్రి భోజనం అనంతరం స్వగృహాలకు పంపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలని అధికారులు ఆదేశించారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 10,150 మందికి ఆశ్రయం కల్పించామని, వీరిలో ప్రతి కుటుంబానికి రూ.3,000 చొప్పున, ఒంటరి వ్యక్తులకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా ఉపాధి కోల్పోయినందున వారికి 50 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. బియ్యం పంపిణీని రేషన్ డీలర్ల ద్వారా నేటి నుండే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిశాంతిని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల వరి పంట తుఫాన్ ప్రభావంతో నష్టపోయిందని, అలాగే ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలు కూడా నష్టానికి గురైనట్లు తెలిపారు. ఈ నష్టాలను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి పూర్తి స్థాయి నివేదిక సిద్ధం



చేస్తున్నట్లు వెల్లడించారు. పంటల నష్టాలను తగ్గించేందుకు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సహాయం పారదర్శకంగా అందజేయాలని సూచించారు. బియ్యం, ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకోవాలని ఆదేశించారు. మామిడికుదురు మండలంలో తుఫాన్ సమయంలో మరణించిన మహిళ కుటుంబానికి, పోస్ట్‌మార్టం అనంతరం ఐదు లక్షల రూపాయల పరిహారం స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుఫాన్ సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి. విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, ఎంపీ జి. హరీష్ మాధుర్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాపత్తులు ఆనందరావు, నిమ్మకాయల చిన్నరాజప్ప, అమలాపురం చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు (డిఆర్ఓ), కే. మాధవి తదితరులు పాల్గొన్నారు.

---

# పోస్ట్ డిజాస్టర్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**-విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**-జిల్లా యంత్రాంగం అప్రమత్తత పట్ల సీఎం హర్షం**

**-జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పోస్ట్ డిజాస్టర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని,విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను హెచ్చరించారు. ఎటువంటి సమస్య వచ్చిన సమన్వయంతో సాధించగలమని పేర్కొన్నారు. జిల్లా యం త్రాంగం చేపట్టిన చర్యల పట్ల రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయడు హర్షం వ్యక్తం చేశారని కలెక్టర్ వివరించారు. బుధ వారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలసి మొంథా తుఫాన్ పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు. సమీక్షలో ఎస్డిపిఓ, కెఆర్ఆర్సి ఎస్డిసి, ట్రైబల్ వెల్ఫేర్ ఎస్డిసి, సిపిఓ, విపత్తుల నివారణ, ఇరిగేషన్, ఏపీ ఈపీడీసీఎల్, డ్వామా పిడి, ఆర్అండ్బి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ లు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, డిసిహెచ్ఎస్, పౌరసరఫరాలు, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మహిళా శిశు సంక్షేమ, మున్సిపాలిటీ, అన్ని మండలాల పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఇతర శాఖల అధికారులు భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వలన ఎటువంటి సమస్య వచ్చిన సమన్వయంతో సాధించవచ్చని గుర్తుచేశారు. స్థానిక నాయకులు, యువత నుంచి మనకి మంచి సహకారం అందిందని, ఇది అభినందించ దగ్గ విషయమని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కంట్రోల్ రూమ్ నిర్వహణపై అందరికీ అవగాహన అవసరమన్నారు. కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహించిన వారికి పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. మనం ప్రస్తుతం మూడు విపత్తులను దాటామని, ప్రస్తుతం పోస్ట్ డిజాస్టర్ ను ఎదుర్కోవడం ప్రధాన కర్తవ్యమని అన్నారు. అందులో ప్రధాన మైనది డిజాస్టర్ ను ఎదుర్కోవడం ప్రధాన కర్తవ్యమని అన్నారు. అందులో ప్రధాన మైనది పారిశుధ్యమని, ప్రతీ వీధి శుభ్రం చేయాలని అన్నారు. నీటి నిల్వలను తొలగించి శుభ్రం చేయాలని, నిర్లక్ష్యం వహించకుండా ముం దుకు సాగాలని తెలిపారు. ప్రతీ వీధి, గ్రామం,వార్డు స్థాయి సిబ్బందితో పూర్తి స్థాయిలో చేయించాలని ఆదేశించారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీరు శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మట్టి గోడలు పాడైన, కూలిన వాటిని గుర్తించాలని, పశువులు, వ్యవసాయ నష్టాలను సంబంధిత అధికారులు జాప్యం లేకుండా అంచనాలను వేయాలన్నారు. సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు త్వరితగతిన అంచనాలను చేపట్టాలన్నారు. తహసీల్దార్లు,ఎంపీడీవోలు గ్రామాల్లో పర్యటించి నష్టాల అంచనా సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభించ వచ్చని, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవ నాలు వినియోగించకుండా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో రిజర్వా యర్ల లైవ్ డేటా వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పిహెచ్ సి, సిహెచ్ సి లకు తరలించిన గర్భిణీలు మరికొన్ని రోజు లు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏఎ న్ఎమ్, ఆశా వర్కర్లు క్యాంపులు ఆపకుం డా హెల్త్ క్యాంపులు నిర్వహించి, ప్రజలకు మందులు అందించి ప్రతీ ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించడం అవసరమని పేర్కొన్నారు. చెరువులు నిండగా ఉన్నాయ




ని,గండ్లు పడే అవకాశం ఉన్నందున ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులు పర్యవేక్ష ణ చేయాలన్నారు. శాఖల వారీగా పోస్ట్ డిజాస్టర్ చెక్ లిస్టు సిద్ధం చేయాలని,శాఖల వారీగా చేపట్టిన వివరాలు అందజేయాల న్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు షాపులపై దాడులు నిర్వహించాలన్నారు. ఎంపిడిఓలు మీ దిగువ సిబ్బంది విధుల్లో ఉన్నవారి డేటా అందజేయాలన్నారు. డిజాస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం వచ్చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధులకు హాజరు కాని వారి పేర్లు శాఖల వారీగా జాబితా అందజేయాల న్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సి.య శ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభు త్వం ఇప్పుడే ప్రభుత్వం 115 జిఓను విడు దల చేసిందని, రిలీఫ్ కేంద్రాల్లో ఉన్న వారికి కిట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. అందుకు సంబంధించిన జాబితా అంద జేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావే శంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.భాస్క రరావు, సిపిఓ ఎస్.ఎస్.ఆర్.పట్నాయక్, ఐసిడిఎస్ పి.డి టి.కనకదుర్గ, డ్వామా పిడి కె.రామచంద్రరావు, కలెక్టరేట్ ఏఓ కె.చిన్నా లో రావు తదితరులు పాల్గొన్నారు..

---

# తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే కోళ్ల

**-శిబిరంలో ఉన్న చిన్నారులకు,మహిళలకు పాలు, పళ్లు, రొట్టెలు, చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే,**

**-ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు, అంటూ ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే,**

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గంలో ప్రకృతి విపత్తు సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని లిఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, తెలిపారు. బుధవారం ఎస్.కోట మండలం పోతనాపల్లి, సంతగైరమ్మపేట గ్రామాల్లో తుఫాన్ సహాయక చర్యల్లో భాగంగా పునరావాస శిబిరాన్ని పర్యవేక్షించి సొంత నిధులతో పునరావాస కేంద్రంలో ఉన్న భాధితులకు తన చేతుల మీదుగా పాలు, పళ్లు, బ్రేడ్స్,చీరలు పంపిణీ చేసి పునరావాస శిబిరంలో ఉన్న బాధితులతో మాట్లాడి వారికి అక్కడ అందుతున్న సౌకర్యాలపై ఆరా తీసి తుఫాన్ సహాయక చర్యలను స్వయంగా పరిశీలించారు. ప్రతి పునరావాస కేంద్రంలో వైద్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా వృద్ధులకు, పిల్లలకు, గర్భిణీ స్త్రీల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,గ్రామ పార్టీ అధ్యక్షులు గోగాడ అప్పల సత్యం, యూనిట్ ఇంచార్జ్ ముత్యాల నాయుడు మరియు సచివాలయ సిబ్బంది,



వైద్య శాఖ సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు

**-ఓపీ చీటీలు ఇవ్వడం దగ్గర నుంచి ప్రతి విభాగం తనిఖీ**

**-వైద్యులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే**

**-త్వరలో 1200పడకల ఆసుపత్రిగా మారుస్తామన్న దగ్గుపాటి**

**-సిబ్బంది ఎక్కడైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ తప్పదని హెచ్చరిక**

అనంతపురం ఎల్లో సింగం న్యూస్

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం ఉదయం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి స్లిప్పులు ఇచ్చే గదుల దగ్గర నుంచి అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. ప్రతి ఓపీని, వార్డులను, ఫార్మసీను కూడా పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. చాలా విభాగాల్లో 9:30 అయినా వైద్యులు రాకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎందుకు ఇంత సమయమైనా వైద్యులు రావడం లేదు, ఎంతవరకు ఓపి నడుస్తుంది అన్న అంశాలపై సూపర్డెంట్ తో మాట్లాడారు. మరోసారి వైద్యులు ఇలా సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ పేషెంట్లు ఉన్నారు.. ప్రతిరోజు ఔట్ పేషెంట్లు ఎంత వరకు వస్తున్నారన్నది కూడా తెలుసుకున్నారు. అక్కడున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు అక్కడున్న సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలుసంతృప్తికరంగా ఉన్నప్పటికీ.. గత 20 ఏళ్ల నుంచి ప్రభుత్వాసుపత్రి 560 పడకలగా మాత్రమే ఉండటం వలన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ప్రతిరోజు ఇన్ పేషెంట్లు 2000 నుంచి 200500 మంది వరకు ఉన్నారని.. అలాగే ఔట్ పేషెంట్లు 1200 మంది వరకు వస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చే బడ్జెట్, వైద్యులు, సిబ్బంది, సౌకర్యాలు చాలడంలేదన్నారు. ఇదే అంశాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కూడా చర్చించామని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. త్వరలోనే 1200పడకల ఆసుపత్రిగా మారుస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది ఎక్కడైనా రోగుల వద్ద నుంచి డబ్బులు తీసుకున్నా.., విధుల్లో నిర్లక్ష్యం వహించిన, వైద్యులు సమయపాలన పాటించకపోయినా గట్టి చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఆర్ఎంఓ హేమలత, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారం, రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.



## పునరావాస కేంద్రాలలోని బాధితులను పరామర్శించిన విక్కుర్తి.





కోదూరు: ఎల్లో సింగం న్యూస్

పునరావాస కేంద్రాలలో గల బాధితులను ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు.
తుఫాను ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. రోడ్ల ప్రక్కన నివాసముండే వారిని అలాగే పూరిళ్ళల్లో నివాసముండే వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. కోదూరు మండలంలోని పునరావాస కేంద్రాలను బుధవారం విక్కుర్తి శ్రీనివాస్ సందర్శించారు. వి కొత్తపాలెంలో హైస్కూల్లో, కోదూరు పంచాయతీలో గల స్వతంత్రపురంలోని హైస్కూల్లో అలాగే కోదూరు సెంటర్లోని ఆర్యవైశ్య ప్రార్థనా మందిరం, కోట రాఘవయ్య పాఠశాలల్లో పునరావాసం పొందుతున్న వారిని శ్రీనివాస్ పరామర్శించి, ప్రభుత్వ సదుపాయాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు పునరావాస కేంద్రాలలో ఏర్పాట్ల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.
**పునరావాస కేంద్రాలలోని వారికి విక్కుర్తి శ్రీనివాస్ భోజనాలను స్వయంగా వడ్డించారు.**
ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, తుఫాను రాబోతున్న హెచ్చరికల నేపథ్యంలో ముందస్తుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యల పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన అనుభవాన్ని ఉపయోగించి ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారని కొనియాడారు.

## మొంథా తుఫాన్ లో యాచకులకు అన్నం పొట్లాలు అందజేత

నందలూరు అక్టోబర్ 28, (ఎల్లో సింగం ప్రతినిధి)

మొంథా తుఫాన్ కారణంగా నందలూరులో దుకాణాలు సముదాయాలు మూత పడడంతో యాచకులకు నిరుపేదలకు పూట గడవని పరిస్థితి నెలకొంది.ఎడతెరపని వర్షం కురవడంతో బిచ్చగాళ్లకు బయటికి వెళ్లలేని పరిస్థితి.ఈ క్రమంలో నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టెంట్ మెంబర్ మరియు బీజేపీ నాయకులు రాచూరి మురళి,హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా జిల్లా చైర్మన్, డాక్టర్ వేపకుంట డేవిడ్ కళ్యాణి రాజు,మాజీ ఎంపీటీసీ మాడపూరి శ్రీరాములు,టిడిపి పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ మెహర్ ఖాన్,,విస్డం స్కూల్ అధినేత వలిమి సుధాకర్,పొంబల శివ నరసింహులు తదితరులు అందరూ కలిసి నందలూరులోని రైల్వేస్టేషన్, అరవపల్లి,మగ్దమ్ షా వల్లీ దర్గా ఎర్రపాపాయపల్లి మరియు గుండ్లూరు శివాలయం పరిసరాలలో యాచుకులకు అన్నం పొట్లాలు అందజేసి తమ ఉదారత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువురు గ్రామవాసులు వారి సేవ నిరతిని అభినందించారు.



## వరద ప్రభావిత ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి నియోజకవర్గంలో మొంథా తుపా ను ప్రభావిత ప్రాంతాలను బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన బుధవారం పర్యటించారు.ఈ మేరకు తెర్లాం మండలంలో గల గంగన్న పాడు గ్రామం చుట్టు పక్కన ఉన్న చెరువు లు నిండిపోవడం వలన గ్రామంలోకి నీరు చేరడం జరిగింది. ఎమ్మెల్యే బేబినాయన గంగన్నపాడు గ్రామంలో ముంపు ప్రాంతాన్ని సందర్శించి, వారికి కావలసిన సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు.అలాగే, అధిక వర్షాలు కారణంగా ముంపుకి గురైన పంట పొలాలను కూడా ఎమ్మెల్యే బేబినాయన పరిశీలించారు.ఎమ్మెల్యే తో పాటు ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు, తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షు లు నర్సుపల్లి వెంకటేష్,మర్రాపు శంకర్రావు, కరణం రమేష్ , మాజీ ఎంపీటీసీ తాడి పోలి నాయుడు తదితరులు పాల్గొన్నారు..





తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమా అన్న ఆదేశాల మేరకు బుధవారం ఉదయం తుఫాను తీరం దాటిన సందర్భంగా డివిజన్లో తెల్లవారుజామున కురిసిన గాలివానికి సెంట్రల్ నియోజకవర్గం 26వ డివిజన్లో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ లో పెద్ద వృక్షం రోడ్డు కు అడ్డంగా పడిపోతే వెంటనే డివిజన్ ఇంచార్జ్ వల్లభనేని సతీష్ గారు దగ్గరుండి పార్కు వర్కర్లు పిలిపించి చెట్లు తొలగించారు అలాగే అల్లూరి సీతారామరాజు వంతెన దగ్గర సాయిబాబా మందిరంలో గోడ కూలి ప్లాట్ఫారం మీద పడిపోతే వెంటనే మన వల్లభనేని సతీష్ గారు టౌన్ ప్లానింగ్ ఏసిపి రాంబాబు గారిని పిలిపించి వెంటనే గోడ తొలగించి మరమ్మత్తులు చేయించారు అనంతరం డివిజన పర్యటన జరిగింది









రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు, ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు.రమణారావు గారు న్యూ రాజరాజేశ్వరీ పేట( %చీ=% నగర్ )నందు పర్యటించి పలు చోట్ల నేలకొరిగిన భారీ వృక్షాలను మున్సిపల్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎంఎల్ఏ మరియు ప్రభుత్వ విప్ శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు, ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు.రమణారావు గారు న్యూ రాజరాజేశ్వరీ పేట( %చీ=% నగర్ )నందు పర్యటించి పలు చోట్ల నేలకొరిగిన భారీ వృక్షాలను మున్సిపల్ సిబ్బందితో తొలగింపచేయించి,కరెంట్ స్తంభాలను ,ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కబీర్, ఇమ్మనుయెల్,తిరుపతి,అప్పల నాయుడు, గణేష్ మరియు డివిజన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గత ఐదేళ్లలో జరగని పనులను 16నెలల్లో చేసి చూపించాం

## నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

- ఎంపీ అంబికాతో కలిసి కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- కార్పొరేటర్లు లేవనెత్తిన పలు అంశాలపై కౌన్సిల్లో చర్చ
-నడిమివంక, మరువ వంక పై అక్రమ నిర్మాణాలను తొలగిస్తామన్న ఎమ్మెల్యే

అనంతపురంఎల్లో సింగం

గత ఐదేళ్లలో జరగని పనులను 16 నెలల్లోనే చేసి చూపించామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరపాలక సంస్థలోని కౌన్సిల్ హాల్ నందు బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి పలు సమస్యలపై చర్చించారు. కార్పొరేటర్లు లెవలెత్తిన అంశాల గురించి కౌన్సిల్లో వాడి వేడిగా చర్చ జరిగింది. పలు సమస్యలపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందిస్తూ వాటిని నిర్ణీత కాలంలోనే పరిష్కరిస్తామని చెప్పారు. కౌన్సిల్ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 30 ఏళ్లుగా నగరంలో అతిపెద్ద సమస్య అయిన డంపింగ్ యార్డ్ కు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. నవంబర్ 2వతేదికి ఇక్కడ చెత్త తొలగించే ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందని.. కానీ వర్షాల కారణంగా ఆలస్యమైనట్లు చెప్పారు. డిసెంబర్ చివరి నాటికి ఇక్కడ చెత్త కనిపించకుండా చేస్తామన్నారు. అలాగే ఇక్కడ ప్రాసెసింగ్ యూనిట్ తో పాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పార్కు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు, టాయిలెట్ బాక్స్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు. వీటిలో కొన్నింటిని థర్డ్ పార్టీ ద్వారా చేసి.. కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తామన్నారు. చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న 80ఫీట్ రోడ్డు, రుద్రంపేట రోడ్లను కూడా వేసినట్లు చెప్పారు. గతంలో అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను కేవలం 16నెలల్లోనే మార్పు తీసుకొచ్చామన్నారు. గతం కన్నా ఎక్కువ వర్షం వచ్చినా.. కాలనీల్లోకి నీరు రాకుండా చేశామన్నారు. రుద్రంపేటలో ముంపు ప్రాంతానికి శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చాలా చోట్ల మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయని, నడిమివంక, మరువ వంక పై నిర్మించిన ఆక్రమణలను తొలగిస్తామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



## హొళగుంద ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయండి

### ఆలూరు తెదేపా ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కి వినతి పత్రం ఇచ్చిన టిడిపి నాయకులు..

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

హొళగుంద మండల ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని హొళగుంద మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవిందు గౌడ్, అబ్దుల్ సుభాన్, ముద్దన బసవన గౌడ్, సిబిఎన్ ఆర్మీ మొయిన్ , వలి బాషా,జాకీర్.,బి అబ్దుల్ రెహమాన్ హుస్సేన్ పీరా ఈబదుల్ల, సుబాన్, తాహెర్ ,ఇలియాస్ తదితరులు బుధవారం నాడు ఆలూరు తెదేపా ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు బుధవారం మాట్లాడుతూ హొళగుంద మండల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో దాదాపు 40 వేల జనాభాకు వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. జనాభా క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వాసుపత్రిని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తే మండల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు.ఆసుపత్రి విస్తరణకు తగినంత భూమి మరియు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని,స్థానికులు, ప్రజా ప్రతినిధులు ఈ ప్రతిపాదనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నారని తెలిపారు.కాబట్టి



ఆసుపత్రి అప్ గ్రేడ్ కొరకు తగిన చర్యలు తీసుకొని ఈ ప్రతిపాదనను సంబంధిత ఉన్నత అధికారులఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఆలూరు తేదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి స్పందిస్తూ ఆసుపత్రి అప్ గ్రేడ్ ప్రతిపాదనను కలెక్టర్, డి ఎం హెచ్ ఓ ల దృష్టికి తీసుకెళ్లి హొళగుంద పి హెచ్ సి ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు

## మండల ప్రజలు మొంత్ ప్రభావంతో జాగ్రత్తలు పాటించండి.ఎస్ఐ రాజారెడ్డి

కుక్కునూరు ఎల్లోసింగం

రాష్ట్రంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈనెల 30 వరకు ప్రజలు గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ ఎస్ ఐ రాజా రెడ్డి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజానీకం మరింత అప్రమత్తంగా ఉండాలనీ, భారత వాతావరణ శాఖ(ఐఎండీ ) సూచించే సలహాలు, హెచ్చరికలను పాటించాలనీ అన్నారు. సాధ్యమైనంత వరకూ బయటకు వెళ్లకుండా ఉండటమే శ్రేయస్కరమని, ముఖ్యంగా కోస్తా ఆంధ్ర వైపు అనవసరమైన దూర ప్రయాణాలను నివారించుకుంటే మంచిదని, భారీ వర్షపాతం సమయంలో వరద ప్రవాహాన్నిభారీ వర్షపాతం సమయంలో వరద ప్రవాహాన్ని దాటేందుకు




ప్రయత్నించరాదనీ, వర్షం వస్తున్నప్పుడు చెట్ల కింద ఉండరాదనీ,వర్షంలో తడవడం, చిన్నపిల్లలు వర్షంలో ఆడకుండా చూసుకోవాలనీ,విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు, వైర్లు, మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలనీ,శిథిలావస్థలో ఉన్న, పాడు పడిపోయిన ఇళ్లలలో నివసించకూడదని.

మురుగునీటి కాల్వలు, కల్వర్టులకు దూరంగా ఉండాలనీ,వరద నీటిలో నడవకూడదని, వరద ప్రవహించే వాగులు, వంకలు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదనీ, ప్రజలందరూ సురక్షితంగా ఉండి స్థానిక అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు.భద్రాచలం నుండి అశ్వారావుపేట వెళ్లే రోడ్లు కూడా రవాణా జరగకుండా వాహనాలు తిరగకుండా చర్యలు చేపడతామని ఎస్ ఐ రాజా రెడ్డి అన్నారు.

## నేటి నుండి అందుబాటులో శవపెటిక ఫ్రిజర్ బాక్స్

రాజాం ఎల్లో సింగం

మానవత రాజాం శాఖ సౌజన్యంతో జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యములో వంగర లో శీతల శవ పేటిక (ఫ్రీజర్ బాక్సు) ను బుధవారం నుండి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. అని జనహిత సంస్థ అధ్యక్షులు కాంబోతుల రమణ తెలిపారు. తనసొంత నిధులతో బాక్సు ను మరమ్మత్తు చేసి భద్రపరిచేందుకు వంగర పి.హెచ్ సి సమీపంలో గది నిర్మించి ప్రారంభించడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం మానవత శాఖ ప్రధాన కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, కార్యవర్గ సభ్యులు పండూరి వేణుగోపాల్ జనహిత సంస్థ అధ్యక్షులు కాంబోతుల రమణ ప్రతినిధులు బెవర సాయరాం నాయుడు మజ్జి గణపతి బలగ పోలినాయుడు తదితరులు




పాల్గొన్నారు.



29-10-2025, బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఇచ్ఛాపురం నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు డాక్టర్ శ్రీ బెందాళం అశోక్ బాబు గారు ఇచ్ఛాపురం మండలం దొంకురు, జగన్నాధపురం మొంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు పరిశీలించారు మరియు ఇచ్ఛాపురంలో ఉన్న పునరావసకేంద్రని పరిశీలించారు అనంతరం ఇచ్ఛాపురం తాసిల్దార్ వారి కార్యాలయంలో జరిగే సమీక్ష సమావేశం పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో apd శ్రీనివాస్ రెడ్డి , agl jd mro mpdo ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలతో పాల్గున్న శ్రీకాకుళంజిల్లా పార్లమెంటరీ తెలుగుమహిళా ప్రధానకార్యదర్శి మరియు కౌన్సిలర్ ఆశి.లీలారాణి.



జీవీఎంసీ 55వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ మరియు రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డా"ఈతలపాక సుజాత తన సొంత నిధులతో జీవీఎంసీ 55వ వార్డ్ గాంధీనగర్ స్లమ్ ఏరియాలో మొంతా తుఫాన్ కారణంగా ఆకలితో వున్న కాలనీ ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమం లొ వార్డ్ నాయకులు జి.వీరుబాబు, ఈ.ఈశ్వరరావు, కే.అప్పారావు, %ఎష్ట్ర%. రమా, రాజీనాయక్, కె. రమణ పాల్గొన్నారు

## కోడూరు నాగాయలంక మండలాలలో విక్కుర్తి శ్రీనివాస్ విస్తృత పర్యటన

నాగాయలంక ఎల్లో సింగం న్యూస్



తుఫాను నేపథ్యంలో కోడూరు, నాగాయలంక మండలాలలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు.గత మూడు రోజుల నుంచి తుఫాను కారణంగా వర్షాలు అలాగే మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటే సమయంలో వీచిన ఎదురుగాలుల దృష్ట్యా బుధవారం విక్కుర్తి శ్రీనివాస్ కోడూరు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి, రైతులు, గ్రామస్తులతో మాట్లాడడంతో పాటు గాలుల వలన నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు. నాగాయలంక మండలంలోని నాలి, బర్రంకుల, ఏటిమోగ గ్రామాలలో పర్యటించి, గ్రామస్తులతో వాతావరణ పరిస్థితులపై కొద్దిసేపు ముచ్చటించారు.అలాగే కోడూరు మండలంలోని పాత ఉపకాలి గ్రామంలో పంట నష్టం తీవ్రతపై రైతులతో మాట్లాడారు. అనంతరం రత్నకోడు ఔట్ ఫాల్స్ సూయిజ్ గేట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశానికి వెన్నెముకలాంటి రైతులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందంజలో దేశానికి వెన్నెముకలాంటి రైతులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. తుఫాను కారణంగా గృహాలతో పాటు పెద ఎత్తున పంటలు నష్టపోయినట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. రైతుల పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రైతులకు న్యాయం చేయడానికి ముందంజలో నిలుస్తుందని తాను ఆశిస్తున్నట్లు శ్రీనివాస్ వెల్లడించారు.బుధవారం ఉదయం కోడూరు మండలంలోని పలు పునరావాస కేంద్రాలను విక్కుర్తి సందర్శించిన విషయం అందరికీ విధితమే.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం







సూళ్లూరుపేట పట్టణంలో ఒక దుర్ఘటన చోటు చేసుకుంది. శేష సాయి కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ క్యాంపు కార్యాలయం సమీపంలో, రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని బైకు ఢీకొని తీవ్ర ప్రమాదం జరిగింది.మన్నే ముత్తూరు పంచాయతీకి చెందిన గంపల కండ్రిగ గ్రామానికి చెందిన పల్లికొండ పుల్లయ్య (వయసు సుమారు 45 సంవత్సరాలు) హైవేపై నడుచుకుంటూ వెళ్తుండగా, నాయుడుపేట వైపు నుంచి అధిక వేగంతో వస్తున్న బైకు పై ఇద్దరు వ్యక్తులు ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు.ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న వెంటనే, ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ ఘటన స్థలానికి చేరుకుని మానవత్వం చాటుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న పుల్లయ్యను స్వయంగా పర్యవేక్షిస్తూ, స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు.తరువాత ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పుల్లయ్య తీవ్ర గాయాల వల్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.స్థానికులు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెంటనే స్పందించి సహాయం చేసిన తీరు పట్ల ప్రశంసలు కురిపిస్తున్నారు. రాజకీయ నాయకురాలిగా కాకుండా ఒక మానవతావాదిగా వ్యవహరించిన డా. విజయశ్రీ చర్య సమాజానికి ఆదర్శమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఇది పెను విపత్తు...రైతులకు తీవ్ర నష్టం జరిగింది : గూడపాటి తులసిమోహాన్

గన్నవరం : ఎల్లో సింగం





కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ముస్తాబాద గ్రామంలో “మొంథా తుఫాను” కారణంగా వ్యవసాయ వరిపంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బుధవారం మధ్యాహ్నం గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్ స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ నాయకులు మరియు రైతులతో కలసి దెబ్బతిన్న వరి పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నష్టం గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తెలియజేశారు, స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ త్వరలోనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నట్లు తెలుపుతూ నష్టం యొక్క అంచనా వివరాలు ప్రభుత్వం దృష్టికి తెలిపేందుకు పూర్తి నివేదిక తయారు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. నష్ట అంచనా నివేదికలు తయారు చేసి ప్రభుత్వం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. “మొంథా తుఫాను” తీవ్రత ముస్తాబాద గ్రామంలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు అండగా నిలుస్తామని ఎవ్వరు అధైర్య పడొద్దని రైతులకు భరోసా కల్పించారు.దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించిన వారిలో గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, ముస్తాబాద గ్రామ టిడిపి అధ్యక్షులు కడియాల రాజశేఖర్, క్లస్టర్ కన్వీనర్ అన్నే హరికృష్ణ, రైతు సంఘం నాయకులు పాలడుగు రత్నారావు, నీటి సంఘం అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు మరియు స్థానిక రైతులు ఉన్నారు.

## రోడ్లపైకి వరద నీరు - గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు - అధికారుల సహాయక చర్యలు

రాజాం రేగిడి ఎల్లో సింగం



, తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలకు రవాణా వ్యవస్థ స్తంభించింది. గెడ్డల్లోని నీరు పొంగి రోడ్లపైకి రావడంతో గ్రామాల మధ్య %-% రాకపోకలకు నిలిచిపోయాయి. కందిశ, తునివాడ, వెంకంపేట కు ఉండే ప్రధాన రహదారిపైకి ఆకులలోవ - గెడ్డ నీరు రావడంతో గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. అలాగే, రేగిడి ఆమదాలవలస గ్రామాల మధ్య సాయన్నఛానల్ నీరు వంతెనపైకి భారీగా రావడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎంపిడిఓ శ్యామలాకుమారి, తహశీల్దార్ కృష్ణలత ఎస్ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో అధికారుల బృందం గ్రామాల్లో పర్యటించి, సహాయక చర్యలు చేపట్టి. రాకపోకలకు జరిగేలా చర్యలు గైకొన్నారు. తుఫాను ప్రభావం వలన వరి పంట పూర్తిగా నీటిలో మునిగి రైతులము పూర్తిగా నష్టపోయామని రైతులు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తుఫాను పునరావాస కేంద్రాన్ని సందర్శన

### గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం..





వేలవర్తి పాడు,మేడి కొండూరు మండలంలో వలస కార్మికులకు సహాయ కార్యక్రమం లో పాలుగోన్నారు జానీ బేగం.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టామని ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని కావున మీరు ఆధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.వేలవర్తి పాడు స్కూల్ యందు పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు ఆహారం,కాయలు పంపిణీ చేశారు.వీరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారు తో చర్చించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, డిపిఓ,మరియు ఎంపీడీవో తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు దూరదృష్టి తో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలతోమోంథా తూఫాను వల్ల జరిగే నష్ట తీవ్రతను నివారించగలరు

### తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మంత్రి నారా లోకేష్ గారు గత ఐదు రోజులుగా తుఫాను పరిస్థితులను సమీక్షిస్తూ అధికారులను ప్రజలను అనుక్షణం అప్రమత్తం చేసి తుఫాను వల్ల జరిగే తీవ్ర నష్టాన్ని నివారించగలిగారని, ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడగలి గారని అన్నారు, ఇటువంటి విపత్కర పరిస్తితులలో చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా ఉండడం ఆంధ్ర రాష్ట్ర అదృష్టమని అన్నారు, తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని,అదేవిధంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ఇస్తుందని, నిత్యవసర సరుకులు కూడా అందిస్తుందని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ అన్నారు.

## పారాది కాజ్ వే ను పరిశీలించిన ఎమ్మెల్యే బేబినాయన ...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



బొబ్బిలి మండల పరిధిలో గల పారాది కాజ్ వే ను స్థానిక ఎమ్మెల్యే బేబినాయన బుధవారం ఉదయం పరిశీలించారు. మొంథా తుపాను ప్రభావంతో పారాది వంతెన వద్ద ఉన్న కాజ్ వే ముంపునకు గురైంది.ఈ విషయం తెలిసుకున్న ఎమ్మెల్యే బేబినాయన పారాది వెళ్లి కాజ్ వే ను పరిశీలించి, నీటి ప్రవాహం ద్వారా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బేబినాయన ఆదేశించారు. తాత్కాలికంగా భారీవాహనాలను దారిమళ్లించి, కొన్ని వాహనాలను మాత్రమే పోలీస్ సిబ్బంది పాత వంతెన పైనుంచి అనుమతిస్తున్నారు.నీటి ప్రవాహం తగ్గినా కాజ్ వే పై నుంచి వాహనాలను వెళ్లకుండా చూడాలని ఎమ్మెల్యే బేబినాయన అధికారులకు సూచించారు..

# మూడు నెలల చిన్నారి గుండె సంబంధిత వైద్యం కోసం

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు గ్రామానికి చెందిన గజ్జెల మల్లేశ్వరి కుమారుడు 3 నెలల చిన్నారి ( భూమా యశ్వంత్ రెడ్డి ) కొద్ది రోజుల నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ తిరుపతిలోని శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. తప్పనిసరిగా సర్జరీ (ఆపరేషన్) చేయాలని వైద్యులు చెప్పడంతో ఆర్థిక ఇబ్బందితో బాధపడుతున్న చిన్నారి తల్లి నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ కాల్ చేసి విషయం చెప్పిన వెంటనే స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి %బాజ% కోసం ఎంపీ లెటర్ ఇచ్చి విజయవాడలో సంబంధిత అధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి అవసరమైన రెండు లక్షల రూపాయలను (2,00,000) గుండె ఆపరేషన్ కోసం మంజూరు చేయించడం జరిగింది.

తమ బాధను అర్థం చేసుకొని ఆపరేషన్ కోసం %బాజ% మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి గజ్జెల



మల్లేశ్వరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

# లింగ వివక్ష చట్టరీత్యా నేరం.

## బేటీ బచావో - బేటీ పడావో లక్ష్య సాధనకు కృషి.

### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

లింగ వివక్ష చట్ట రీత్యా నేరమణి, దేశ వ్యాప్తంగా బేటీ బచావో – బేటీ పడావో లక్ష్య సాధన కోసం కృషి జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.న్యూ ఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీనడ్డా అధ్యక్షతన 31వ కేంద్ర పర్యవేక్షణ మండలి సమావేశం జరిగిందని కేంద్ర పర్యవేక్షణ మండలి సభ్యురాలు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ Pre-Conception and Pre-Natal Diagnostic Techniques (Prohibition of Sex Selection) Act, 1994 అమలు, ప్రగతిని సమీక్షించి, లింగ సమానత్వం, మహిళా రక్షణ, గర్భనిర్ధారణకు ముందు, తర్వాత లింగ వివక్ష నిర్మూలన వంటి అంశాలపై చర్చించామన్నారు.దేశవ్యాప్తంగా "బేటీ బచావో – బేటీ




పడావో" లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా ఈ సమావేశం ముఖ్యమైన అడుగుగా నిలిచిందన్నారు.

# ప్రభుత్వము ముందస్తు జాగ్రత్తలతోనే తుఫాను ప్రభావం తీవ్రతతగ్గింది

## మాజీ మంత్రివర్యులు కళా వెంకట్రావు

రాజాం ఎల్లో సింగం

తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వల్లనే నష్టం తగ్గిందని మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు అన్నారు. ఆయన బుధవారం రాజాం లో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అని, అందువల్లనే క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న అధికారులను తుఫాన్ తీవ్రతను ముందుగా గుర్తించి నష్టం తీవ్రతను తగ్గించారని అన్నారు. 5 రోజులుగా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లను అనుసంధానం చేయడం



వల్ల ప్రజలను అప్రమత్త చేశారని ఆయన అన్నారు. అలాగే ప్రభావిత ప్రాంతాల్లో ముందుగా గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించారన్నారు.ఎడతెరిపి లేని వర్షాలు కురవడం వల్లన పొట్ట దశ లో ఉన్న వరి పంట నేల ఒరిగింగని అన్నారు. అదేవిధంగా రహదారులు కొంత వరకు దెబ్బ తిన్నాయని ఆయన అన్నారు. ప్రసార మాధ్యమాల్లో తుఫాన్ ప్రభావం పై ప్రభుత్వం అప్రమత్తం చేయడం కొంతవరకు నష్టం వాటిల్ల కుండా పనికివచ్చిందన్నారు. అలాగే విద్యుత్, ఇరిగేషన్, వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ అప్రమత్తం చేయడం, ముఖ్యమంత్రి, తోపాటు యువ నాయకుడు లోకేష్ సచివాలయం లో ఉండి నిరంతరం సూచనలు ఇచ్చారని స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి కర్తవ్యం






రాయచోటి, అక్టోబర్, 29 (ఎల్లో సింగం ప్రతినిధి)

ఎంపియుపి ఉర్దూ స్కూల్ నందు రెండవ రోజు భాగంగా రాయచోటి రెడ్డి కాలనీ చెర్లోపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొక్కలు నాటడం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.జ్యోతి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడేందుకు ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలు,విద్యాసంస్థలు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి అని.చెట్లు నాటడం,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం,నీటి సంరక్షణ వంటి చర్యలు ప్రతి వ్యక్తి తన జీవితంలో అమలు చేయాలి అని.విద్యార్థులు, యువత పర్యావరణ స్నేహపూర్వక కార్యక్రమాల్లో పాల్గొని సమాజంలో అవగాహన కల్పించాలి.ఒక చెట్టు నాటితే వంద ప్రాణాలను కాపాడినట్లే అనే నినాదంతో ముందుకు సాగితే భవిష్యత్ తరాలకు పచ్చదనం అందించగలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి,వెంకటరమణ అధ్యాపకులు మరియు విద్యార్థినిలు అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఏలూరు జిల్లా ముదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::::

మొంధా తుఫాను పై చంద్రన్న ఆదేశాలతో అన్నిశాఖల అధికారులు సేవలు ప్రసంశనీయమన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వాతావరణ శాఖ తెలియచేసిన ప్రకారంగా గత 4 రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొంధా తుఫాన్ పై ముంపు ప్రాంత ప్రజలని పునరావాసకేంద్రాలకు తరలించి,వారికి కావలసిన,వైద్య,ఆహారాన్ని అందిస్తూ,నెల్లూరు జిల్లానుండి విజయనగరం జిల్లా వరకు అన్ని శాఖల అధికారులుకి ఆదేశాలు జారిచేసి అప్రమత్తంగా చేసి కేంద్ర,రాష్ట్ర, విపత్తు సిబ్బందిని అన్ని గ్రామాలలో సహాయక చర్యలకు పంపించి,ఎన్.డీ.ఏ.నాయకులు,కార్యకర్తలు కి స్వచ్ఛందంగా తుఫాన్ సహాయాక చర్యలలొ తమవంతుగా జిల్లా స్తాయి నుండి గ్రామ స్తాయి వరకు అన్ని శాఖాధికారులు, వారి సిబ్బంది ముంపు ప్రాంత ప్రజలని పునరావాసకేంద్రాలకు తరలించి,వైద్య,ఆహార,సదుపాయాలు కల్పించి,పునరావాస కేంద్రాలకు వచ్చిన ముంపు ప్రాంత ప్రజలకు 3000–నగదును,25 కేజీల బియ్యాన్ని అందిస్తామన్నారని, సీ.ఏం.చంద్రన్న ప్రతి గంట,గంటకు కన్ఫరెన్స్ సమావేశాలు నిర్వహిస్తూ,ప్రజలకు సేవచేస్తూ,రహదారులపై పడిన వృక్షాలని,తొలగిస్తూ,విద్యుత్ అధికారుల పర్యవేక్షణలో విద్యుత్ మారమత్తులు చేస్తూ, ఈ రోజున సీ.ఏం.చంద్రన్న తుఫాన్ నష్టాన్ని అంచనా వేయటానికి హెలికాప్టర్ ద్వారా కృష్ణా,ఏలూరు, జిల్లాల్లో ఏరియల్ సర్వే చేస్తూన్నారని,అందరి కి ప్రభుత్వం ద్వారా సహాయ,సహకారాలు అందిస్తారని, అనుక్షణం ప్రజలకోసం,కష్టపడుతున్న చంద్రన్న ఋణం తీర్చుకొలేనిదని,అన్ని జిల్లాలలోనూ ప్రజలకి సేవ చేస్తున్న జిల్లా స్తాయి నుండి గ్రామ స్థాయి అధికారులుకి,ఎన్.డీ.ఏ.నాయకులకి,కార్యకర్తలకి ధన్యవాదాలు తెలియచేసారు

# దేవీపట్నం మండల టీడీపీ అనుబంధ సంఘాల తెలుగు రైతు కమిటీ అధ్యక్షుడిగా చారపు రామారావు దొర (భీంపల్లి రాంబాబు)

దేవిపట్నం అక్టోబర్ 29(ఎల్లో సింగం ప్రతినిధి):



చారపు రామారావు దొర తెలుగు రైతు అధ్యక్షులు



ఈరేటి బ్రాహ్మజిరావు ప్రధాన కార్యదర్శి

రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు దేవీపట్నం మండల అనుబంధ సంఘాల తెలుగు రైతు కమిటీ సభ్యులను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఓ్రపకటనలో తెలియజేశారు. అధ్యక్షునిగా చారపు రామారావు దొర నియమితులయ్యారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన కార్యదర్శిగా ఈరేటి బ్రహ్మాజీరావు ఉపాధ్యక్షులుగా అడ్డపల్లి సత్యనారాయణ,జొన్నల పెద్ద రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బుడమల రామకృష్ణారెడ్డి, గనిశెట్టి వీరబాబు, కడుపుట్ల దుర్గాప్రసాద్, కార్యదర్శులుగా పాములేటి చిన్నారెడ్డి, కుర్ల సత్యనారాయణరెడ్డి, ప్రగడ దివేశ్వరరావు, మరో ఐదుగురు ఐదుగురు సభ్యులను నియమించామని తెలియజేశారు ఈ నియామకాల పట్ల నూతనంగా నియమితులైన సభ్యులందరూ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ గారికి, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు గారికి, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి గారికి, నియోజవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి, దేవీపట్నం మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు గారికి మండల నాయకులు అందరికి కూడా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. అంతేకాకుండా టిడిపి పార్టీకి మరియు మాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని మరియు పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకొని వెళ్తు అందరికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో హడక్ కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు,తైలం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,కొండ్ల చిన్న కొండారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జొన్నల రాంబాబు(నాని),ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,కేశవరపు చంద్ర కుమార్(పండు),మాజీ తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అడబాల వీరభద్రరావు, జొన్నల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, పేరుగాని ఏసు,ఈత శివాజీ, కాసాని వెంకటేశ్వరరావు, మట్ట నరసింహమూర్తి(కాపు), కొత్తపల్లి సత్యనారాయణ, కారం పోచమ్మ, పుట్టపల్లి మల్లేష్,కర్రి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వద్దకు పోలవరం విలీన మండలాల సమస్యలు తీసుకువెళ్లిన

## అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్

**రంపచోడవరం(కూనవరం)(ఎల్లో సింగం ప్రతినిధి):**
ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నీ వెలగపూడి సచివాలయంలో వారి ఛాంబర్ లో కలిసి మూడు నెలల క్రితం అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కాచవరం మరియు పోచవరం పంచాయతీలను 2006 రెవెన్యూ లెక్కల ప్రకారం మెరూన్ గ్రామాలుగా ప్రకటించిన దాని మీద ఆయా పంచాయతీలలో ఉన్న గ్రామాలను 41.15 కాంటూరులో కలపాలని మంత్రి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వాటికి సంబంధించి మంత్రి గారి సూచనల మేరకు రాష్ట్ర పునరావాస కమిషనర్ గారిని పోలవరం అడ్మినిస్ట్రేటివ్ అధికారి గారిని కలిసి మంత్రి రామానాయుడు గారు ఇచ్చిన లెటర్స్ అందించి విషయం వారికి చెప్పడం జరిగింది ఈ గ్రామాలే కాకుండ కూనవరం మండలం లో వెంకటాయపాలెం కరకగూడెం చుచిరేవులగూడెం దూగుట్ట ఇంకా మండలంలో ఉన్న మరిన్ని గ్రామాలు గోదావరి వరదల సమయంలో ఆయా గ్రామాలులో ప్రజలు పడుతున్న సమస్యల గురించి విపులంగా మంత్రి గారికి వివరించడం జరిగింది అదేవిధంగా ప్రతి సంవత్సరం వచ్చే గోదావరి శబరి నదుల వరదల వలన కూనవరం మండలం లో గ్రామాలు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలను వివరించడం జరిగింది వెంటనే మంత్రి గారు స్పందించి ఆయా శాఖల అధికారులకు కూనవరం మండలం లో గ్రామాల పరిస్థితి పై నివేదిక అందించామని ఆదేశిస్తూ ఈ గ్రామాల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెట్టి మీకు తగు న్యాయం చేస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గారపాటి రాంబాబు తోటకూర



వీర్రాజు బూత్ ఇంచార్జి ఏడుకొండలు ఆలూరి రవీంద్ర షేక్ సుభాన్ యువత నాయకులు చిమడబోయిన రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వరదలపై ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి....

## రంపచోడవరం నియోజవర్గంలో ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి సుడిగాలి పర్యటన

**రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):**
మొంథా తుఫాన్ కారణంగా విస్తృత పర్యటన చేసి పొలాలను, వాగులను పరిశీలించిన ఎమ్మెల్యే %ు%రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి. మొంథా తుఫాన్ కారణంగా ప్రజలు చాలా అప్రమత్తం గా ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. నియోజకవర్గంలోని గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో బుధవారం ఆమె సుడిగాలి పర్యటన చేశారు. తొలుత గంగవరం మండలంలోని కురుమగొంది లో కన్నేరు వాగును పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేశారు. అనంతరం పనుకురాతిపాలెం పెద్దేరు వాగు, రాజవొమ్మంగి అప్పలరాజు పేట ప్రాజెక్ట్ ను పరిశీలించి రైతులకు, ప్రజలకు పలు సూచనలు చేసి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వ అధికారులు చెపుతున్న జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి నష్టం జరిగినా నేరుగా తనకు తెలియజేయాలన్నారు. నష్టం పరిహారం





జరిగినా నష్ట పరిహారం అందేలా చర్యలు చెప్పడతానన్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితిలో వాగులు దాటకుండా ఉండాలని సూచించారు. ఆయా ప్రదేశాల్లో పోలీసులు పటిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్నా సంభ%శీ%ధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే రైతులెవ్వరూ అధైర్య పడవద్దు అని ఆందోళన చెందవద్దని మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేను మీకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అలాగే త్వరలో రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. వేటమామిడిలో మొంథా తుఫాన్ వలన విరిగి పడిన స్తంబాలు, చెట్లు ప్రదేశాన్ని పరిశీలించి త్వరితగతిన పునరుద్దరణ చేయాలని కోరారు. అలాగే తుఫాన్ వల్ల దెబ్బతిన్న విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు విద్యుత్ శాఖ బృందాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు దూర దృష్టితో, అపార అనుభవంతో అధికారులను, కూటమి పార్టీ నాయకులను, ప్రజలను అప్రమత్తం చేసి తుఫాన్ వల్ల అధిక నష్టం జరగకుండా చూశారని తెలిపారు. అలాగే మన నియోజకవర్గంలోముఖ్యంగా ప్రాణనష్టం జరగకుండా కాపాడగలిగామని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజవొమ్మంగి లో ఇటీవల అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న చల్లా వీరభద్రరావు కి రూ:1,36,438/-లు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కు అందజేశారు.
కార్యక్రమంలో ఆమె వెంట %ూవీజ% చైర్మన్ లోతా లక్ష్మణరావు, రాష్ట్ర ఇండస్ట్రీయల్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, మాజీ మండలంపార్టీ అధ్యక్షులు గణజాల తాతారావు, దూసరపాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు, సొసైటీ అధ్యక్షులు పాము అర్జున్, మండలం పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, గొర్లె సాగర్, బాలయోగి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, జనసేన రాజవొమ్మంగి మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, కింతాడ నానిబాబు,రాజవొమ్మంగి తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీఓ లోకుల యాదగిరీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో మరో భారీ ప్రయోగానికి సిద్ధం

**సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం**
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో చారిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. 2025 నవంబర్ 2న దేశం మొత్తం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఎల్ వి ఏం 3-యం5 బాహుబలి రాకెట్ నింగి లోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ రాకెట్ ద్వారా సి ఎం ఎస్-03 (జి సాట్ -7 ఆర్) ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రయోగం తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) లోని రెండవ లాంచ్ ప్యాడ్ నుండి జరగనుంది. సుమారు 4,400 కిలోల బరువుతో ఉన్న ఈ ఉపగ్రహాన్ని భూమి నుండి 36,000 కిలోమీటర్ల ఎత్తులోని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జి టి ఓ)లోకి పంపే ప్రయత్నం చేయనున్నారు శాస్త్రవేత్తలు.
ఈ ఉపగ్రహం ముఖ్య ఉద్దేశం దేశంలోని రక్షణ, కమ్యూనికేషన్ రంగాలను మరింత బలోపేతం చేయడం. అదనంగా, మారుమూల గ్రామాలు, దూర ప్రాంతాలు, సముద్ర ప్రాంతాలు వంటి చోట్ల కూడా మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ఇస్రో ఇప్పటికే ఈ ప్రయోగానికి సంబంధించిన ట్రయల్స్, సిస్టమ్ చెక్స్ పూర్తి చేసింది. బాహుబలి రాకెట్ యొక్క విశ్వసనీయతను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రయోగం విజయవంతమయ్యే అవకాశం చాలా ఉన్నదని నిపుణులు విశ్వసిస్తున్నారు.ఈ ప్రయోగం విజయవంతమైతే, భారత్ మరోసారి తన అంతరిక్ష శక్తిని ప్రపంచానికి చాటుతుందనడంలో సందేహం లేదుజి సాట్ 7 ఆర్ ఒక కమ్యూనికేషన్ ఉపగ్రహం, ఇది సైనిక అవసరాల కోసం ఉపయోగపడుతుంది. ఇది భారతదేశంలోని రక్షణ వ్యవస్థకు సమాచార సేవలను అందిస్తుంది, ముఖ్యంగా భారత నావికాదళానికి చెందిన విమానాలు, యుద్ధనౌకలు, జలాంతర్గాములతో నిజ-సమయ (రియల్ - టైమ్) కమ్యూనికేషన్లను అనుమతిస్తుంది. ఈ ఉపగ్రహం వివిధ సైనిక ఆస్తులను అనుసంధానించడం ద్వారా దేశ రక్షణ సామర్థ్యాలను పెంచుతుంది. జి సాట్ 7 ఆర్ పనితీరుసైనిక సమాచార వ్యవస్థ విమానాలు, యుద్ధనౌకలు మరియు జలాంతర్గాముల మధ్య సమాచార మార్పిడిని సాధ్యం చేస్తుంది.నిఘా మరియు ట్రాకింగ్: భారత మహాసముద్రంలో చైనా నౌకలు మరియు జలాంతర్గాములను ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది, దీనికి ఒక పెద్ద రాడార్ డోమ్ సాయపడుతుంది.ఇతర ఆస్తులను అనుసంధానం: ఐ ఎన్ ఎస్ విక్రాంత్ వంటి నౌకలు మరియు బ్రహ్మోస్ క్షిపణుల వంటి



ఆయుధాలను అనుసంధానం చేస్తుంది.భారీ సమాచార సేవలు: తక్కువ బిట్ రేట్ వాయిస్ నుండి అధిక బిట్ రేట్ డేటా వరకు వివిధ రకాల కమ్యూనికేషన్ సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇస్రో జిసాట్ 7 ఆర్ అనేది తక్కువ బిట్ రేట్ వాయిస్ నుండి అధిక బిట్ రేట్ డేటా కమ్యూనికేషన్ వరకు విస్తృత శ్రేణి సర్వీస్ స్పెక్ట్రమ్‌ను అందించడానికి ఇస్రో రూపొందించిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం

# ఐ.పోలవరం పర్యాటక ప్రాంతంలోని అద్దె ప్రతిపాదికన గిరిజన యువతి యువకుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది...

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్



**రంపచోడవరం అక్టోబర్ 29 (ఎల్లో సింగం ప్రతినిధి):**
బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రంపచోడవరం మండలం ఐ.పోలవరం కాలువ ప్రక్కన పర్యాటక ప్రాంతంలోని 260 స్క్వేర్ ఫీట్ గల షాప్ నెంబర్ -3 అద్దె నాలుగువేల రూపాయలకు గాను అదేవిధంగా 400 స్క్వేర్ ఫీట్ గల షాప్ నెంబర్- 2 అద్దె రూ.4,500/ గాను నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆసక్తిగల గిరిజన యువతి యువకులు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్ తో సహా నవంబర్ ఒకటో తారీకు సాయంకాలం మూడు గంటల లోపు ఈ షాపులలో ఏ ఏ వ్యాపారాలు చేయుదురో దరఖాస్తుతో పాటు వాటి వివరాలు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సమర్పించుకోవలసిందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన

## మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఎల్లో సింగం**

మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నంద్యాల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల పరిస్థితిని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కుందు నది పరివాహక ప్రాంతం (నందమూరి నగర్ వైపు రోడ్), వైయస్సార్ నగర్, పెద్దకొట్టాల, శ్యాం నగర్ చామకాలువ, శ్రమదానం బ్రిడ్జి, ఎస్బిఐ కాలనీ (రామకృష్ణ పిజి కాలేజ్ సమీపం) వంటి ప్రాంతాల్లో పర్యటించి వరద నీటి ప్రవాహం, కాలువల సామర్థ్యం, మరియు నివారణ చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి, కలెక్టర్ ల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమన్నారు. ప్రస్తుతం కుందు నది పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టంపెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో అనవసరంగా సంచరించరాదని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

**జిల్లాలో తుఫాను పరిస్థితిపై కలెక్టర్ వివరణ**

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో మంగళవారం సాయంత్రం నుండి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయన్నారు. జిల్లాలో సగటు వర్షపాతం 10 సెంటీమీటర్లు కాగా శ్రీశైలం మండలంలో 26 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో 10 సెంటీమీటర్లకు మించిన వర్షపాతం నమోదైన మండలాలు మొత్తం 10 ఉన్నాయన్నారు. ముఖ్యంగా నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు నియోజకవర్గాలు ఈ భారీ వర్షాలకు ఎక్కువగా ప్రభావితమయ్యాయని కలెక్టర్ తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్‌కు సరైన పరిపుష్టి లేకపోవడంతో దిగువకు సుమారు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల కుందు నదిలో ప్రవాహం పెరిగిందన్నారు. అయితే నీటిని నియంత్రణలో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. నంద్యాల అర్బన్ ప్రాంతంలో మొత్తం ఆరు లోతట్టు ప్రాంతాలు ఉన్నాయని, వాటిలో సుమారు 1,400 కుటుంబాలు నివసిస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరి ఇళ్లలోకి నీరు చేరిందో వారిని సమీపంలోని పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్ల పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజనం, వసతి వంటి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ రాజ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారుల సహకారంతో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించేలా ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పంపిస్తున్నామని వివరించారు. అలాగే పంట నష్టం మరియు ఇతర నష్టాల అంచనా వేయడం జరుగుతోందని, గురువారం సాయంత్రం నాటికి పంట పొలాల్లోని నీరు తగ్గిన తర్వాత స్పష్టమైన వివరాలు లభించే అవకాశం ఉందన్నారు. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొంథా తుఫాను కారణంగా ప్రతి జిల్లాలో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎదురయ్యే ఏ సమస్యలనైనా ప్రభుత్వానికి వెంటనే నివేదించడం జరుగుతోందని, ముఖ్యంగా మొక్కజొన్న, వరి, మిరప, ఉల్లి, పూల వంటి పంటలు వేసిన రైతులకు ప్రభుత్వం నుండి తగిన సహాయం అందించబడుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాల కారణంగా నల్లమల్ల ప్రాంతంలో కురిసిన వర్షాలు 21 వాగుల్లో ప్రవహించి కుందు నదిలో కలిశాయని తెలిపారు. దాంతో బండి ఆత్మకూరు మండలం నారాయణపురం, ఆత్మకూరు మండలంలోని భవనాసి వాగు పొంగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు, బండి ఆత్మకూరు మండలాలు, మహానంది మండలం నందిపల్లి, నంద్యాల అర్బన్ ప్రాంతాల్లో మొత్తం ఆరు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్ష సూచన ప్రస్తుతం లేకపోవడంతో ఉప్పొంగిన వాగులు, రోడ్లమీద ప్రవహిస్తున్న నీరు తగ్గే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం, ఆత్మకూరు ప్రాంతాల్లో మాత్రమే వర్ష సూచన ఉన్నదని, మిగతా ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 31వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్ ఇతర అధికారులు వారి వెంట పాల్గొన్నారు.,

---

# ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి తో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలతో మొంథా తూఫాను వల్ల జరిగే నష్ట తీవ్రతను నివారించగలిగారు..

## మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్

**రంపచోడవరం అక్టోబర్ 29 (ఎల్లో సింగం ప్రతినిధి):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి వల్లే తీవ్రమైన మొ%శీ%థా తుఫాను ప్రాణ ఆస్తి నష్టం లేకుండా ఎదురుకోగలిగామని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి రంపచోడవరం మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్ ఒక ప్రకటనలో అన్నారు... ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మంత్రి నారా లోకేష్ గారు గత ఐదు రోజులుగా తుఫాను పరిస్థితులను సమీక్షిస్తూ అధికారులను ప్రజలను అనుక్షణం అప్రమత్తం చేసి తుఫాను వల్ల జరిగే తీవ్ర నష్టాన్ని నివారించగలిగారని ,ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడగలిగారని అన్నారు,ఇటువంటి విపత్కర పరిస్తితులలో చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా ఉండడం ఆంధ్ర రాష్ట్ర అదృష్టమని అన్నారు,తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని, అదేవిధంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ఇస్తుందని అలాగే 25 కేజీలు బియ్యం, కేజీ కందిపప్పు, పామయిల్ కేజీ, ఉల్లిపాయలు కేజీ,బంగాళదుంపలు కేజీ, పంచదార కేజీ, నిత్యావసర సరుకులు ఇస్తారని తెలియజేశారు..కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర ఎస్టీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి చవలం బాపన్న దొర,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ,కేశవరపు చంద్రకుమార్(పండు), దేవీపట్నం మండల టీడీపీ ఉపాధ్యక్షులు ఎల్లేటి కృష్ణమోహన్,రంపచోడవరం హాస్పిటల్ డైరెక్టర్ చోటు, తదితరులు పాల్గొన్నారు.



---

# కుప్పం యువకుల గ్రేట్ ఆంధ్ర రైడ్ ప్రారంభం



**కుప్పం, అక్టోబర్ 29/ ఏల్లో సింగ**

కుప్పం పట్టణంలోని ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ముగ్గురు యువకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రేట్ ఆంధ్ర రైడ్ యాత్రను ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ రైడ్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కుప్పం నుంచి బయలుదేరిన ఈ ముగ్గురు యువ రైడర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలను సందర్శించి ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకుని, చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మంచి పరిపాలన గురించి వివరించనున్నారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు యువతకు మరింత ఉత్సాహాన్ని ఎంపీ వారి బంగారు భవిష్యత్తుకి వారి భవిష్యత్తుని ఈ విధంగా అవకాశం ఉంటుందంటూ యువతకు సూచించారు ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పి ఎస్ మునిరత్నం యువ రైడర్లను అభినందిస్తూ, యువత ఇలాంటి సానుకూల కార్యక్రమాల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పచ్చ జెండా ఊపి వారి ప్రయాణానికి ఆంజనేయ స్వామి సన్నిధిలో పూజా కార్యక్రమం నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై యువ రైడర్లను అభినందించి, విజయవంతంగా యాత్ర పూర్తి చేయాలని శు భాకాంక్షలు తెలిపారు.

---

# పందిళ్ళపల్లి లోపూర్తిగా మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించిన

## చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య

పందిళ్ళపల్లి గ్రామములోని వాద మరియు వారాటి లో పూర్తిగా మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు మరియు చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మహేంద్ర నాథ్ గారు ఇతర ప్రముఖులు అధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత గారు ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్ గారు పిఎసిఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు గుత్తి రామాంజనేయులు నియోజకవర్గ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు పోలకం చంద్రశేఖర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పేరిసెట్ల బాలచంద్ర ఇతర నాయకులు రైతులు అధికారులు పాల్గొన్నారు



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in